THE ANDHRA PATRIKA, MADRAS

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

31/7/52

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-4-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 14 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 16-4-1951 వెల 1 అణా.

చైనా సరిహద్దులను అమెరికన్ విమానాలు ఉల్లంఘించినవని ఆరోపణ

ఎర్నెస్ట్ బెవిన్ మృతి

మాజీ విదేశాంగమంత్రిగా ఆయన సేవ ఘనమైనదని చర్చిల్ ప్రశంస

లండన్, ఏప్రిల్ 14 ఇటీవలివరకు బ్రిటిష్ విదేశాంగమంత్రిగా వ్యవహరించిన ఎర్నెస్టు బెవిన్ నేటిరాత్రి దివంగతులైనారు ఆయన వయస్సు 70 సంవత్సరాలు

అస్వస్థత కారణంగా మార్చి 9 వ తేదిని విదేశాంగమంత్రి పదవికి బెవిన్ రాజీనామా ఇచ్చారు ఆయన తరువాత ఆస్థానంలో హెర్బర్ట్ మారిసన్ ప్రవేశించారు

బెవిన్ ఒక సంవత్సరం క్రిందటినుంచి అస్వస్థతగా ఉంటున్నారు. నేటిఅపరాహ్ణం ఆయన పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించింది. 8 గంటలు దాటిన తరువాత ఆయన మృతిచెందారు

గతసంవత్సరం రెండు పర్యాయాలు ఆయనకు శస్త్రచికిత్స చేశారు ఇటీవల న్యూమోనియావల్లకూడా ఆయన బాధపడ్డారు.

యుద్ధకాలంలో చర్చిల్ నాయకత్వం క్రింద ఉన్న మంత్రివర్గంలో ఆయన కార్మికశాఖా మంత్రిగా పనిచేశారు. ఈ వార్త తెలియ పరచగా విన్‌స్టన్ చర్చిల్ ఇలా చెప్పారు – "మన దేశాన్ని ఘనంగా సేవించిన విదేశాంగ మంత్రులలో బెవిన్ ఒకరు"

మృతి చెందడానికిముందు ఆయన చేసిన పని లండన్‌లో ఒక సర్వీసుసభలో బ్రిటిష్‌పౌరుడున్న ప్రధాని అట్లీని పరిచయం చేయడమే. నిన్నటిరోజున బెవిన్ అట్లీని పరిచయించి, ఆయన మంచందగ్గర కొలదినేపు గడిపారు.

బెవిన్ నిర్యాణంచెందిన కారణంచేత లండన్‌లోని ఈస్టుపూల్ విచ్ నియోజక వర్గంలో ఉపఎన్నిక జరుగుతుంది. 1950 ఎన్నికలలో ఆ నియోజక వర్గంనుండి 12,870 ఓట్లు మెజారిటీతో ఆయన గెలుపొందారు.

బెవిన్ జీవితంలోని సంఘటనలు

ప్రపంచ ఇతిహాసంలో ఒక మహా క్లిష్టమైన దశలో బ్రిటిష్ విదేశాంగ మంత్రిగా వ్యవహరించే భాగ్యం ఆయనకు లభించింది బెవిన్ వ్యవసాయకార్మికుడుగా తన జీవితం ప్రారంభించాడు.

పోర్టుస్మత్ లోని విన్స్ ఫోర్టులో 1881 మార్చి 9వ తేదిని ఆయన జన్మించాడు ఆయన జననానికి ముందుగా నే తండ్రి స్వర్గస్థుడైనాడు. బెవిన్ కాలంగేడ్ల పిల్లవాడుగా ఉన్నప్పుడు తల్లికూడా పరమపదించింది తల్లి "బిడ్‌చైల్డ్"గా జీవితం గడిపింది.

చిన్నతనంలోనే పొలంలో పనిచేయ్య కొడం ప్రారంభించాడు తరువాత ఒక రెస్టారెంట్‌లో పనివాడుగా ఉన్నాడు

(2-వ పేజీ చూడుడు)

పెకింగ్‌లోని 'టాస్' ప్రతినిధికథనం

పూచౌ పట్నంపై జరిగిన దాడిలో చాలామంది హతులైనారట

లండన్; ఏప్రిల్ 15 ఏప్రిల్ 11 వ తేదిని 200 అమెరికన్ యుద్ధవిమానాలు చైనా సరిహద్దుల నుల్లంఘించినవని కమ్యూనిస్టు చైనా ప్రభుత్వ వార్తాసంస్థ ఈ రోజున ప్రకటించినట్లు పెకింగులోని 'టాస్' విలేఖరి వ్రాస్తున్నాడు

ఆ విలేఖరి ఇంకా ఇలా తెలియపరిచాడు "జాతీయవాద చైనాప్రభుత్వం ఉన్న ఫార్మోజా ద్వీపానికి ఎదురుగా చైనా భూభాగంపై భూకయిక్ రాష్ట్రంలో పూచౌ, అమాయ్‌లకు మధ్యనున్న సముద్రతీరాన్ని ఆ విమానాలు పరిశీలించినవి.

"పూచౌపద్ద అమెరికన్ యుద్ధవిమానాలు పరిహద్దుదాటి నగరంపై మరకు పాకులు కాల్చినవి నగరంలో చాలమంది ప్రజలు హతులైనారు. చాలమందికిగాయాలుతగిలినవి

"అమాయ్‌కు సమీపంగా, చువాన్‌చు వారు దక్షిణంగాఉన్న గ్రామాలపై 46 అమెరికన్ విమానాలు ఎగిరినవి మరి 86 విమానాలు పరిహద్దు నతిక్రమించినవి

అమాయ్‌మీదుగా మరి రెండు విమానాలు ప్రయాణం చేసినవి "

ప్రెసిడెంట్ ట్రూమన్‌పై అవిశ్వాస తీర్మానం

రాజ్యాంగ సవరణకు అభిలాష

వాషింగ్టన్, ఏప్రిల్ 14 సెనేట్, ప్రజాప్రతినిధి సభల సభ్యుల్లో మూడింట రెండు వంతులమంది అధ్యక్షునిమీద విశ్వాసంలేదట్లు తీర్మానిస్తే, అధ్యక్షుడిని పదవినుంచి తొలగించటానికి వీలుకలిగిస్తూ అమెరికన్ రాజ్యాంగాన్ని సవరించాలని ప్రజాప్రతినిధి సభ సభ్యుడు హూడెర్ సేతు ప్రతిపాదించాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌పై నేరారోపణ జరపాలన్న ప్రతిపాదనకు ఇది ప్రత్యామ్నాయమని ఆయన అన్నారు

అమెరికన్ రాజ్యాంగంలో అధ్యక్షునిపై నేరారోపణ జరపటానికి అనుమతించే సూత్రం దేశద్రోహం, లంచం, ఇతరముఖ్యాపరాధాలకింద అధ్యక్షునిపై నేరారోపణ చేయడానికి అవకాశం ఉన్నది.

'దురాక్రమణదారులను అమెరికా తృప్తిపరచదు'

రిపబ్లికన్‌పార్టీ విమర్శకు ట్రూమన్ సమాధానం

వాషింగ్టన్, ఏప్రిల్ 14 "కొరియాయుద్ధాన్ని అంతంచేసే నిమిత్తం దురాక్రమణ దారులను సంతృప్తి పరచే ఒడంబడికలను అమెరికాజరుపుకోదు" అని అధ్యక్షుడు ట్రూమన్ ఈరోజున విస్పష్టంగా ప్రకటించారు.

కొరియా విషయంలో రష్యా, చైనాలను సంతృప్తిపరచే విధానాన్ని తాను అనుసరిస్తున్నట్లు జనరల్ మెకార్థర్ అనుయాయులు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు

డెమొక్రాట్ పక్ష సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనఇంకా ఇలాచెప్పారు.

"కొరియా యుద్ధపరిణామంగా ప్రపంచ సంగ్రామం సంభవించడమే మనలక్ష్యం. దురాక్రమణను ప్రతిఘటించకపోతే ప్రపంచ యుద్ధం సంభవిస్తుంది. శాంతి పునరుద్ధరించడమే మనలక్ష్యం.

"దురాక్రమణను ప్రజాస్వామ్య దేశాలు సహించవనికమ్యూనిస్టువాయకులు గుర్తించితే కొరియా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడం సాధ్యం

మెకార్థర్ బర్తరఫ్ విషయంలో ప్రజలలో నిరసనభావం రేకత్తించడానికి ప్రయత్నిస్తున్న రిపబ్లికన్ పార్టీ ప్రపంచయుద్ధ నిరోధంకన్న మరుపటి ఎన్నికలలో గెలుపొందడమే అత్యంత ప్రధానమైన విషయమని భావిస్తున్నది

"అమెరికా కొరియానుండి వైదొలగాలని చెప్పడం తప్పు. అంతిమాత్రంచేత మనం సాధించ గలిగే దేమీలేదు కమ్యూనిస్టు దురాక్రమణవారులను మనం ఎక్కడో అక్కడ ప్రతిఘటించక తప్పదు.

"కొరియా యుద్ధం ఫలితంగా మూడు ప్రధానమైన సంఘటనలు జరిగినవి. (1) ఇతర దేశాలను వశపరచుకొనడానికి కమ్యూనిస్టులు తయారు చేసిన పథకాలు తలక్రిందులైనవి. (2) పురాయుధ ధారణకు తగినంత వ్యవధి ప్రజాస్వామ్య దేశాలకు లభించింది. (3) కొరియా దురాక్రమణను నిరోధించడం చేత నియంతృత్వానికి జెబ్బతగిలింది పరుసగా అపజయాలు సంభవిస్తే నియంతృత్వాలు మనలేవు "

కొర్నీపాడు బాడి కేసులో

9 మంది అరెస్టు

ఒంగోలు, ఏప్రిల్ 18. ఇంటిల తుతాలూ కాలోని కొర్నీపాడుపై జరిగిన దాడి సందర్భములో పోలీసులు యిప్పటికి 9 మందిని అరెస్టు చేసిరి. (స్వ వి.)

వి. పి. మీనన్‌గారికి ఒరిస్సాగవర్నర్ పదవి

ఢిల్లీ, ఏప్రిల్ 14; ఒరిస్సా గవర్నరైన అసఫాలీగారు అనారోగ్యకారణము చేత మే నెల ఆరంభము మంచియు మూడు నెలల వెలవు గైకొని పోవుచుండుటచేత వారి స్థానే ఒరిస్సా గవర్నరుగా పనిచేయుటకై భారత ప్రభుత్వార్యదర్శి ప్రస్తుతము ఇండియా ప్రభుత్వ సంస్థాన వ్యవహారశాఖ కార్యదర్శిగా నున్న వి పి మీననుగారిని నియమించిరి.

సోమనాథాలయంలో జ్యోతిర్లింగ ప్రతిష్ఠ

మే 10 న రాజేన్‌బాబు రాక; ఆహ్వానసంఘం ఏర్పాటు

రాజకోట, ఏప్రిల్ 14. సోమనాథ దేవాలయ జీర్ణోద్ధరణ ఉత్సవమునకు వచ్చువారిని ఆహ్వానించుట కేర్పరుపబడిన సంఘము రేపు ప్రభాస పట్టణంలో సమావేశమగును. ఈ సభకు నవనగర్ జామ్‌సాహెబు గారు, భారతప్రభుత్వ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ మున్షీగారు, అహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ దేవేశ్ గారు హాజరయ్యెదరు ఈ దేవాలయములో ప్రతిష్ఠింపబడనున్న శివలింగము యిదివరకే జయపూరునుండి వచ్చినది. ఇది 7½ అడుగుల ఎత్తు నల్లరాతిలింగము. తెల్లని చలువరాతిలో చెక్కిన యితర విగ్రహములు గూడ వచ్చినవి. 2 వేలమంది అతిథులకును, 50 వేలమంది యాత్రికులకును తేర్పాట్లు పూర్తియైనవి. రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ మే 10 వ తేదీన వచ్చి ఆలయ లింగప్రతిష్ఠ గావించెదరు. ఆనాటి అవరోహణ సమయమున నవనగర్ జామ్‌సాహెబు గారు శ్రీకృష్ణ పరమాత్మ భౌతిక కాయమును విసర్జించిన ప్రదేశమున నిర్మింపబోవుచున్న భవనమునకు శంకుస్థాపనము గావించెదరు.

సుప్రీం సోవియట్ సమావేశం

మాస్కో, ఏప్రిల్ 14 రష్యను రిపబ్లికు తాలూకు సుప్రీం సోవియట్ సమావేశము క్రెమ్లిను మందిరములో నేడు జరిగెను స్టాలిను, మాలాటోవు మున్నగు ప్రభుత్వ కార్యవర్గమువారు హాజరైరి రష్యను రిపబ్లికు సభాధ్యక్షుడు అనిచ్‌కోవు చేటి ప్రారంభోపన్యాసములో రష్యా ఎప్పుడు నూ ప్రపంచశాంతి కొరకే పోరాడుచున్నదని చెప్పెను.

1951 సం॥ బడ్జెటు యీ సమావేశములో చర్చింపబడును. కొత్త మంత్రివర్గము ను ప్రెసిడెంటును ఎన్నుకొనుట జరుగును. ఈ సభా కార్యక్రమము నేడు ఆమోదింపబడెను.

బడ్జెటు లెక్కలను ఆర్థికశాఖామంత్రి ప్రతిపాదించెను.

'ఆస్ట్రియన్ స్త్రీతో నేతాజీ సుభాస్ చంద్రబోస్ వివాహవార్త సత్యమే'

ఇప్పటివరకూ విషయాన్ని రహస్యంగా వుంచడానికి కారణాలు వివరిస్తూ శరత్‌చంద్రబోస్ సతి ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 14: ఆస్ట్రియన్ స్త్రీయగు ఎమిలీ షెంకిల్‌ను నేతాజీ సుభాస్ చంద్రబోసు 1942వ సం॥ములో జర్మనీలో వివాహము చేసికొన్న మాట నిజమేనని కీ॥ శే॥ శరచ్చంద్ర బోసుగారి భార్య శ్రీమతి విభావతీ బోసు నిన్న హిందూస్థాన్ స్టాండర్డు పత్రిక ప్రతినిధితో ముచ్చటించుచు చెప్పెను.

"1948వ సం॥ డిసెంబరు మాసములో నేను, నాభర్త నేతాజీ భార్యను వియన్నాలో కలిసికొని యుంటిమి మమూర్తితో సహా భారత దేశమునకు రావలసినదిగా నా భర్త శ్రీమతి నేతాజీని మేము వియన్నాలో నుండగా కోరెను "నేతాజీతో కలిసి వచ్చెదను, లేదా భారత దేశములో నేతాజీని కలిసికొనిన వీలను సమయమున వచ్చెదను" అని ఆమె చెప్పెను నేతాజీ జీవించుగానున్నాడని శ్రీమతి సుభాస్ చంద్రబోస్ దృఢముగా నమ్ముచున్నదని వేరుగా చెప్ప నవసరము లేదు జర్మనీలో నేతాజీకి సన్నిహితులగు భారతీయులకు ఈ వివాహ వృత్తాంత మంతయు తెలిసియే యున్నదని నా భర్త కీ॥ శే॥ శరచ్చంద్రబోస్‌గారు నాతో చెప్పియుండిరి. కాని కుటుంబ క్షేమము నకుగాను ఆ వార్తను దాచవలసి వచ్చెను నేతాజీ ఆస్ట్రియాలో నివసించ వలసి యుండెను ఆ దేశము యుద్ధరంగంలోకి దిగుటచేత మిత్ర మండలి సేనలు ఆ దేశమును జయించి ఆక్రమించుకొను అవకాశ మెంతేని యుండెను యుద్ధకాలపరిస్థితులవల్ల ఈ వివాహ వార్త పైకి పొక్కకుండా చేయుటవసర మయ్యెను నేతాజీభార్యపేర వ్రాసిన ఉత్తరమును శ్రీమతి నేతాజీ మాకు మేము వియన్నాలో నుండగా అందజేసెను. నేతాజీభార్య వాంఛ ననుసరించి నా భర్త ఆ వార్తను వెల్లడిచేయలేదు. ప్రకటించలేదు, నేతాజీజాడ తెలియకున్న ప్రస్తుత పరిస్థితులలో అందరినోళ్ళలో నానుచుండుట శ్రీమతి నేతాజీకి యిష్టములేకుండెను ఈ లేఖను ప్రకటించవలసిన కాలము, లేక అవసరము వచ్చినదని శరచ్చంద్రబోసు తలచే యెడల దానిని ఆయన వెల్లడించుటకు శ్రీమతి నేతాజీసమ్మతించెను. అని గం॥ భా॥ పమానురాలైన విభావతీబోసు చెప్పెను.

నేతాజీ స్మారక చిహ్నాలు

జాతీయవస్తు ప్రదర్శనశాలకు నెహ్రూ బహూకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 నేతాజీ సుభాస్ చంద్రబోసు 1943 వ సం॥ములో సింగపూరు నందు ఒకలక్ష రూపాయలకు వేలం వేసిన వెండికాట్నమును, నేతాజీ ఉపయోగించిన త్రివర్ణపతాక యిప్పుడు ప్రధాని పండిత నెహ్రూగారివద్ద నున్నవి. వీటిని ఆయన ఢిల్లీ ప్రభుత్వ భవనమునందలి చిత్రవస్తు ప్రదర్శనశాలకు పంపును ఈ విషయమున పండిత నెహ్రూగారే నేడివ్వటం జరిగిన ఆజాద్ హింద్ ఫౌజు విచారణ, సహాయ సంఘముల సమష్టి సభలలో ప్రకటించిరి. ఈ సంఘమువకు సర్దార్ పటేల్ స్థానే అధ్యక్షుడుగా ప్రధాని నెహ్రూగారు ఎన్నుకొనబడిరి. ఇప్పటి కార్యకర్తలే యికముందు గూడ నుండవలెనని సభవారు నిర్ణయించిరి. అత్యంత దీనస్థితిలోనున్న 8 వేల మంది ఆజాద్, ఫౌజు అఖీసర్లను, సామాన్యులైన కులను పునరుద్ధరించుమార్గములు సూచించు ఒక విజ్ఞప్తిని ఆజాద్ ఫౌజు సలహా సంఘము వారు సభలో ప్రధానికి సమర్పించిరి. వీరికి తగిన పనులు చూడవలెనని మెమోరాండం కోరెను. ఆజాద్ ఫౌజు సహాయ సంఘము యొక్క ఆర్థికస్థితిని విచారించుటకు సభవారొక ఉపసంఘము నేర్పరిచిరి.

పర్షియాలోని అబడాన్‌లో మానవేగముల పనివారి సమ్మె

ప్రధానితో బ్రిటిష్ రాయబారి సంభాషణ

టెహరాన్, ఏప్రిల్ 14: అబడాన్‌లోని అంగ్లో - ఇరానియన్ నూనె సంస్థకు చెందిన రిఫైనరీ చుట్టూ సమ్మెదారులు ఈరోజున పికెటింగు చేస్తున్నారు తత్ఫలితంగా పనులకువచ్చే కార్మికుల సంఖ్య 12 వేలనుండి 3 వేలకు తగ్గినట్లు ఇక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

అబడాన్ పర్షియా సింధుశాఖ తీరంపై ఉన్నది అక్కడి రిఫైనరీ ప్రపంచంలో కల్లా పెద్దది గురువారంనాడు ఆవగరంలో సంభవించిన కల్లోలాలలో 13 మంది హతులైనారు

పికెటింగు జరిగే సమయంలోనే ఆవగరంలో కార్మికులు వ్యతిరేక ప్రదర్శనాలు కూడా జరిపారు.

టెహరాన్ లోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డ్ ఈరోజున పర్షియా ప్రధానమంత్రి హుస్సేన్ అలాను కలుసుకుని, నూనె గనుల ప్రాంతంలోని పరిస్థితిని బ్రిటిష్ ప్రభుత్వం చాల తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆయనకు తెలియ పరిచారు

తనపౌరుల రక్షణకు బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొన దలుస్తున్న చర్యలు గురించికూడా ఆయన ప్రధానికి వివేదించినట్లు తెలుస్తున్నది

దక్షిణ పర్షియాలోని పరిస్థితిపట్ల బ్రిటిష్ ప్రభుత్వ వైఖరిని ఆయన పర్షియా రాజుకు కూడా తెలియ పరచవచ్చు.

బ్రిటిష్ ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించడానికి తగిన చర్యలు తీసుకొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనుమానించదంటూ హెర్బర్ట్ మారిసన్ నిన్న లండన్ లో ప్రకటించారు.

సాధారణంగా ఉండే రోజువారీ నూనె ఉత్పత్తి 1,80,00,000 గాలనులనుండి 1 కోటి గాలనులకు తగ్గినది.

అబడాన్‌కు వెలుపల అంగ్లో-ఇరానియన్ నూనె సంస్థకు చెందిన ఇతర నూనెగనులున్న ప్రాంతాలలోని పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది

ఈ నూనెగనులన్నీ ఖుజిస్తాన్ రాష్ట్రం

(2 వ పేజి చూడుడు)

ఇండియాకు అమెరికా ధాన్యం సప్లయి

ఢిల్లీలోని అమెరికా రాయబారి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 ఇండియాకు 20 లక్షల టన్నుల ఆహారధాన్యాన్ని సరఫరాచేయడం విషయమైన బిల్లునుగూర్చిన విచారణ సందర్భంలో ఆలస్యంమీద అట్లా వుంచినా, ఈ దేశానికి అవసరమైన ధాన్యాలలో ½ వంతు ధాన్యాలను అమెరికాయే సరఫరా చేస్తున్నదని న్యూఢిల్లీలోని అమెరికన్ రాయబారి కార్యాలయంవారు ప్రకటించారు.

ఇండియా అమెరికాలో కొన్న ధాన్యాలు త్వరితంగా సరఫరాకావడానికి అమెరికా తగిన నౌకలనుగూడా ఇస్తున్నదని, ఈ మధ్య ఈ సరఫరా మరుకుగా సాగుతున్నదని గూడా వీరు వెల్లడిచేసారు

1951 లో ఇండియా 40 లక్షల టన్నుల ధాన్యం ఇతరదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసివుంది. ఇందులో 10 లక్షల టన్నులు అమెరికాయే సరఫరా చేస్తున్నది 1950 అక్టోబరునుండి 1951 ఏప్రిల్ వరకు గడించిన కాలంలో అమెరికా ఇండియాకు 60 లక్షల 4ర వేల టన్నుల ధాన్యం సరఫరాచేసింది.

ఈరోజే అమెరికాలో ఎంత ధాన్యం కావాలంటే అంత ధాన్యం ఇండియా కొనుక్కోవచ్చును. ఆ ధాన్యాన్ని సరఫరా చేసేందుకు తగిన నౌకలను అమెరికా సమకూరుస్తుంది.

మెకార్థర్‌కు హీరో హిటో వీడ్కోలు

టోకియో ఏప్రిల్ 15 జపాన్ చక్రవర్తి హిరాహితో నేడు అమెరికన్ రాయబార కార్యాలయానికివచ్చి జనరల్ మెకార్థర్‌కు స్వయంగా వీడ్కోలు చెప్పారు ఇది జపాన్ రాజకుటుంబ చరిత్రలో అపూర్వమైన సంఘటన విదేశీయుడైన ఒక ప్రైవేట్ వ్యక్తిని దర్శించడానికి జపాన్ సామ్రాట్ ప్రత్యేకించి వచ్చిపెట్టుకొని ఆ వ్యక్తివద్దకు రావడం ఇదే ప్రప్రథమం ప్రెసిడెంట్ ట్రూమన్ జారీచేసిన బరరప్ ఉత్తర్వులో జనరల్ మెకార్థర్ టోకియోలో ఒక మామూలు విదేశీపౌరుడుగా మారిపోయినారు.

కేంద్రబడ్జెట్: తపాలా రేట్లు

—(o)—

దేశముఖ్‌తో భేదాభిప్రాయం: కిద్వాయ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: తపాలారేట్లు హెచ్చింపుమనుగురించి బడ్జెట్‌లో అర్థికమంత్రి ఉదహరించకపోవటానికి కారణం, అర్థికమంత్రికీ, తనకూవచ్చిన అభిప్రాయభేదమేనని తపాలామంత్రి రఫీ అహ్మద్ కిద్వాయ్ నేడు పార్లమెంటులో వెల్లడించారు

"కొన్ని రేట్లను పెంచటానికీ, కొన్ని సౌకర్యాలను రద్దుచేయటానికీ ప్రభుత్వం అమోదించింది వాటిని అర్థికమంత్రి బడ్జెట్ ప్రతిపాదనలో చేర్చాడు కాని ఆ సూచనకు నేను అంగీకరించనందువల్ల అవి ఉపసంహరించబడినవి ప్రజలకు మొదటి ప్రతిపాదన లంత ఎక్కువ కష్టాన్ని కలిగించనటువంటి కొత్త ప్రతిపాదనలను నేనుచేసి, స్థాయి నలహాసంఘానికి ఉదహరించాను రేట్లు పెరుగుతుందనుకు సంబంధించిన కొన్ని ప్రతిపాదనలను ఆ సంఘం ఏకగ్రీవంగా అమోదించింది

కొత్త మనిఆర్డర్ రేట్లవల్ల 80 లక్షలు, ఇన్సూర్ రేట్ల సవరణవల్ల 1½ లక్షలు, కొన్ని సందర్భాలకు నిర్బంధ ఇన్సూర్ పద్ధతిని ప్రవేశపెట్టినందువల్ల 16 లక్షల రూపాయలు ఆదనంగా రాగలవు. కలకత్తా టెలిఫోన్ వ్యవస్థ చాల అసమర్థంగా ఉండటమేకాక రేట్లు చాల ఎక్కువగా ఉన్నవి. అందువల్ల అక్కడ కొన్ని సౌకర్యాలు ఇవ్వబడవని," అని ఆయన వివరించారు

బొంబాయి-కలకత్తా విమానరేటు తగ్గింపు

బొంబాయి, ఏప్రిల్ 14 బొంబాయి నుంచి కలకత్తాకు ఎయిర్ యిండియా కంపెనీవారి విమానసర్వీసు రేటు తగ్గింపబడినది ఒక్కసారి ప్రయాణానికి రూ 260 లు. రాను పోను రేటు రూ 475 ఈ కొత్తరేట్లు ఏప్రిల్ 16 నుంచి అమలులోనికి వచ్చును ఈ రేట్లు తగ్గింపును ఇండియా ప్రభుత్వం అమోదించెను.

తన శిరోజములకేది మంచిదో ఆమెకు తెలియును.

మీకు తెలియునా?

(కేశవర్ధిని వాడివారిలో ఒకరి తల ఫోటో టచింగుచేయనిది)

తెలియకపోతే, ఆమె మార్గము నవలంబించి ఇప్పటి నుంచే మీ శిరోజములకు కేశవర్ధిని వాడండి ఈ కేశసంపద సర్వకాలము మీ సొమ్మే అవుతుంది

క్రమము తప్పకుండ కేశవర్ధిని వాడితే, అది వెంట్రుకల పొడవును, కాంతిని వృద్ధిపరచుటే కాక, మధ్యవయసు మళ్ళేవరకు తలవెంట్రుకలు నిండుగాను తుమ్మెద రెక్కల వలె నల్లగాను, నిగనిగలాడునట్లును పుంజీలుగాను చేయును.

కేశవర్ధిని

కేశవర్ధిని వాడి అందమైన కురులను పెంచుకొనండి.

కాంగ్రెస్‌లో మెకార్థర్ ప్రసంగావకాశం

ట్రూమన్ హర్షం

వాషింగ్టన్, ఏప్రిల్ 18 అమెరికన్ సెనేట్, ప్రజా ప్రతినిధుల సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించటానికి జనరల్ మెకార్థర్ ఆహ్వానించబడ టం కనవసరం అంతోషం కలిగిస్తున్నదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ప్రకటించారు

"మన ప్రముఖ సైనికులలో ఒకరికి కాంగ్రెసు ఇటువంటి గౌరవాన్ని ఇవ్వటం ఎంతో ఉచితంగా ఉన్నది" అని ఆయన అన్నారు

జనరల్ మెకార్థర్‌ని ఆహ్వానించాలని ప్రజాప్రతినిధి సభలో రిపబ్లికన్ సభ్యులు చేసిన ప్రతిపాదనను డెమోక్రటిక్ ప్రతినిధులు కూడా బలపరచిన తరవాత ప్రెసిడెంట్ ట్రూమన్ సైనిధంగా ప్రకటించారు. ఈ తీర్మానాన్ని ప్రజాప్రతినిధి సభ రూల్స్ కమిటీ మంగళవారం నాడు పరిశీలిస్తుందని ప్రజాప్రతినిధి సభాధ్యక్షుడు శాంబర్న్ చెప్పడించారు రూల్స్ కమిటీ దానిని సామధూతితో కి పరిగణిస్తుందన్న నమ్మకాన్ని ఆయన వెల్లడించారు

ప్రజా ప్రతినిధి సభా తీర్మానంలో మెకార్థర్ ఎప్పుడు ప్రసంగించేదీ నిర్దేశించలేదు మెకార్థర్ ని కలుసుకో బోతున్న సభ్యుల కమిటీకి ఆ అంశం వదలివేయబడ్డది

ఆహ్వాన ప్రతిపాదనను సెనేట్ మంగళవారం నాడు చర్చిస్తుందని సెనేటులో డెమోక్రాట్ పక్ష నాయకుడు మైక్ ఫ్లన్డ్ వెల్లడించారు ప్రతిపాదన పట్ల ప్రభుత్వ వైఖరిని గురించి ఆయన వ్యాఖ్యానించ నిరాకరించారు కాని, ప్రజా ప్రతినిధుల సభలో డెమోక్రాట్ సభ్యులచర్యను చూసినతరవాత డెమోక్రాట్ల సందేహాలు తొలగిపోతున్నవనే చెప్పవలసి ఉంటుంది

మెకార్థర్ సహచరుడి ప్రకటన

టోక్యో, ఏప్రిల్ 18 జనరల్ మెకార్థర్ కింద కెండవసేనానిగా ఉన్న మేజర్ జనరల్ కరత్మ్ విట్నీ, మెకార్థర్ తిరుపు నేడొక ప్రకటనచేస్తూ, కొరియా యుద్ధాన్ని విస్తరింపచేయాలని మెకార్థర్ ప్రతిపాదించి నట్లు చేయబడిన ఆరోపణ అబద్ధమని ఖండించారు

కమ్యూనిస్టులను అనుసరిస్తున్న ప్రాథేయ విధాన ప్రతిపాదకులు ఇటువంటి దుర్విమర్శలు చేస్తున్నారని ఆయన నిందించారు

రెమింగ్టన్ రాండ్ ఇన్ కార్పొరేటెడ్ కంపెనీ అసిస్టెంట్ రిటైర్డ్ కర్నెలీ డైరెక్టర్లలో ఒకరుగా మెకార్థర్ మూడు నెలలపాటు పనిచేయబోతున్నాడని ఆకంపెనీ అధ్యక్షుడు జేమ్స్ రాండ్ నేడు ప్రకటించారు ఆపదవి లో ఏడాదికి 17 లక్షల రూపాయల వేతనం ఇవ్వబడుతుందని ఒక పత్రిక ప్రకటించిన తర్వాతనే ఆయన ఏమీ మాట్లాడలేదు

మెకార్థర్ నిరీక్షణ

వాషింగ్టన్, ఏప్రిల్ 15 అమెరికన్ కాంగ్రెసులో తాను మాట్లాడే విషయం ముందుగా తేలాలన్న ఉద్దేశంతో సెనేట్ సాయుధ బలాల కమిటీ ఎదట సాక్ష్యమిచ్చే విషయాన్ని జనరల్ మెకార్థర్ నిన్న రాత్రి వాయిదా వేశారు

బెవిన్ మృతి

(1 వ పేజీ తరువాయి)

ఆ తరువాత బాక్ డ్రైవరుగా పనిచేయడం ప్రారంభించి, కార్మికోద్యమంలో ప్రవేశించాడు బ్రిస్టల్ లోని నిరుద్యోగులకు చెందిన "పనిచేయడానికి హక్కున్నదని వాదించే సంఘానికి" కార్యదర్శి అయ్యాడు అప్పటికి బెవిన్‌కు 20 సంవత్సరాల వయస్సు 30 సంవత్సరాల వయస్సులో బెవిన్ డాక్ పనివారి సంఘానికి అధ్యక్షుడైనాడు

జాతీయస్థాయిలో అయినా విద్య సభ్యసిరిచని అతనిలుడు మరి పది సంవత్సరాలలో "డాక్ పనివారల న్యాయవాదిగా" ఆయన దేశంలో అంతటా ప్రసిద్ధి చెందాడు

ట్రాన్స్ పోర్టు, జనరల్ పనివారల సమాఖ్యను ఆయన స్థాపించాడు అప్పటి నుండి 18 సంవత్సరాల పర్యంతం బెవిన్ దానికి కార్యదర్శిగా ఉండి, ఆ బ్రహ్మాండమైన సంస్థను నడిపిస్తూ వచ్చాడు

అనంతరం బెవిన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అధ్యక్షుడైనాడు. కార్మిక ప్రపంచంలోని ప్రముఖులలో ఒకడుగా బెవిన్ తరువారయ్యాడు.

యుద్ధ కాలంలో జాతీయ సంతర్జాతీయ నిర్మాణ సందర్భంలో విశిష్ట శ్రద్ధతో ఆయనను కార్మిక శాఖామంత్రిగా ఎన్నుకున్నాడు.

అంతర్జాతీయ పార్టీ మెరటు సభ్యుడు కావడానికి రెండు పర్యాయాలు విఫల ప్రయత్నాలు చేసిన బెవిన్ లండన్‌లో ఒక నియోజకవర్గంనుండి పోటీ లేకుండా ఎన్నికైనప్పుడాడు

మొత్తం 4,60,00,000 మంది ప్రజలలో 2,50,00,000 మందిని ఆయన జాతీయ సేవా కార్మికశాఖలలో ప్రవేశపెట్టగలిగాడు

1945 లో కార్మిక పక్షం ఎన్నికలలో గెలుపొందింది విదేశాంగ మంత్రిగా నియమింపబడడం దేశంలోని చాలమందికి కాస్త బెవిన్‌కు కూడా ఆశ్చర్యం కలిగించింది

విదేశాంగ వ్యవహారాలలో ప్రత్యేక శిక్షణ లేకపోయినా, కార్మికోద్యమంలో రాయబారాలు నడపడంలో ఆయన గడించిన అనుభవం అతనికి విశేషంగా ఉపకరించింది

విదేశాంగ మంత్రిగా నియుక్తుడైన వెంటనే బెవిన్ పాలస్తీనా రాయబారాలలో పాల్గొనవలసి వచ్చింది.

రష్యాతో రాయబారాలలో పాల్గొన్న ప్పటికీ పశ్చిమదేశాలలో ఆయన శాంతిసంధులవంటి విషయాలలో ఆయన రష్యాతో ఒకటుకుడు పదుర్పు లేకపోయాడు

పండిత నెహ్రూ సంతాపసందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 బెవిన్ నిర్యాణం పట్ల తన సంతాపం తెలియపరుస్తూ భారత ప్రధాని పండిత నెహ్రూ బ్రిటిష్ ప్రధాని అట్లీకి పంపిన సందేశంలో ఇలా ఉన్నది

"బెవిన్ మృతిచెందినవార్త దుఃఖకరమైనది. ప్రపంచంలోని ప్రముఖులలో ఒకరైన ఆయన మరణించడం ప్రపంచానికి తీరని నష్టం. ఆయన మరణం మా హృదయపూర్వకమైన సానుభూతి ఆయన సామర్థ్యము, నిజాయితీ, సానుభూతి కొనియాడుతుంది. ఆయన తరువాత మా సానుభూతిని బెవిన్ సతికి తెలియపరచ ప్రార్థన

క్రిందటి యుద్ధకాలంలో బ్రిటిషు విదేశాంగ మంత్రిగా వ్యవహరించిన ప్రభుత్వ వ్యక్తిరేకపక్ష ఉపనాయకుడు ఆంథోనీ ఈడెన్ ఇలా ప్రకటించారు

"యుద్ధ కాలంలోని జాతీయ మంత్రి వర్గంలో అయిదు సంవత్సరాల పర్యంతం మేము సహచరులమనుగా పనిచేశాము మేమిద్దరమూ ఏ జాడా ఒక్క కటువైనమాట కూడా అనుకోలేదు ఆయనపట్ల నాకు అత్యంతమైన ఆదరభావం ఏర్పడింది విదేశాంగ మంత్రిగా వ్యవహరించిన కాలంలో తన పక్షంకన్న దేశక్షేమానికే కాంక్షించి ఆయన కృషిచేశాడు"

సోమవారం కామన్సు సభ సమావేశం ప్రారంభమైనప్పుడు సెంట ఆయన కోరికోర్లు సమర్పించడం జరుగుతుంది మరి సభ, తర్వాత ప్రకటిస్తారు.

దేశజనాభా 36 కోట్లు

5 కోట్ల పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 1951 లో తయారుచేసిన జనాభా లెక్కలప్రకారం భారతదేశం జనాభా పదిహేండ్లలో 13 4% పెరిగిందని నేడు ప్రకటించబడింది

1940 జనాభా లెక్కలప్రకారం భారతదేశం జనాభా 31 కోట్ల 48 లక్షల 30 వేలు ఇప్పుడు 36 కోట్ల 15 లక్షల 20 వేలు. అంటే ఈ పది సంవత్సరాలలోను ఈ జనాభా 5 కోట్ల పైచిలుకు పెరుగుదల చూపిందన్నమాట.

ఈ జనాభాలో రాజ్యాంగంలో చేర్చబడిన ఏ, బి, సి, డి, రాష్ట్రాల జనాభా మొత్తం పొందుపరచబడి వుంది కాని కాశ్మీర్ జనాభాగాని, అస్సాం కొండజాతి ప్రాంతాల జనాభాగాని, ఇందులో యథోక్తంగా పొందుపరచబడలేదు. అయినా కాశ్మీర్ సంస్థానం జనాభా మాత్రము మూజువాణీగా ఈ లెక్కల్లో చేర్చబడింది పిక్కల జనాభా లెక్కలు మామూలుగానే ఇందులో చేర్చబడినాయి

ఈ మొత్తం జనాభాలో కొరకు కులాల సంఖ్య 74 లక్షల 79 వేల 3 వందల 78.

రాష్ట్రంవారీగా జనాభాలెక్కల వివరణ

"ఏ" పార్టు రాష్ట్రాలు —

రాష్ట్రం	జనాభా	పురుషులు	స్త్రీలు	పెరుగుదల శాతం
అస్సాం	9129442	4869678	4259764	20 2
బీహారు	40218916	20192567	20046349	10 1
బొంబాయి	35948559	18631888	17311476	21 8
మధ్యప్రదేశ్	21237898	10688811	10689087	8 6
మద్రాసు	56952882	28418661	28588671	14 3
ఒరిస్సా	14644298	7240008	7404285	6 4
పంజాబు	12538611	6780770	5857841	0 4
ఉత్తరప్రదేశ్	63254118	33142457	30111661	11 9
పశ్చిమ బెంగాలు	24786683	13531994	11446742	18 5

"బి" పార్టు రాష్ట్రాలు —

రాష్ట్రం	జనాభా	పురుషులు	స్త్రీలు	పెరుగుదల శాతం
హైదరాబాదు	18612964	9464495	9188469	14.2
జమ్మూ, కాశ్మీర్	—	—	—	—
మధ్య భారత్	7941642	4128308	3813334	11 1
మైసూరు	9071678	4663858	4407820	26 8
పెప్సూ	8468631	1878205	1595426	1 3
రాజస్థాన్	15297973	7966208	7331771	15 2
సౌరాష్ట్ర	4136006	2094903	2041087	27 5
తిరువాంకూర్ కొచ్చిన్	9265157	4615885	4649828	26 6

"సి" పార్టు రాష్ట్రాలు —

రాష్ట్రం	జనాభా	పురుషులు	స్త్రీలు	పెరుగుదల శాతం
అజ్మీర్	692506	359572	332934	17 5
భోపాల్	838107	438778	399329	6 8
బిలాస్‌పూర్	127566	65332	62234	16 4
కూర్గ్	229255	129338	103912	35 5
ఢిల్లీ	1741992	990443	753549	90 0
హిమాచల్ ప్రదేశ్	989437	516317	473120	8 8
కచ్	567457	273388	294462	16 4
మణిపూర్	577058	284747	294311	19 1
త్రిపుర	649058	339962	309996	26 7
వింధ్య ప్రదేశ్	3577431	1834610	1742821	6 7

"డి" పార్టు రాష్ట్రాలు —

రాష్ట్రం	జనాభా	పురుషులు	స్త్రీలు	పెరుగుదల శాతం
అండమాన్ నికోబార్ దీవులు	30968	19036	11927	—8 3
నెక్కిరి	135640	70961	64698	11 5

ప్రపంచజనాభా

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 14 ప్రపంచ జనాభా ప్రపంచ ఆహార సమస్యా యన్ని మించిపోగల ప్రమాదం వీర్పడగల పాదకాలం కన్పిస్తున్నదని సమితి కార్యాలయం నేడు ఒక హెచ్చరిక చేసింది

నిన్న వీరు ఒక నివేదిక జారీచేశారు అందులో ప్రపంచ జనాభా ఇప్పుడు ఎంతో వున్నది ఆహారసమస్యాయం ఎంతగా వున్నదీ వివరిస్తూ' వారు ఇందులో మనిషికి తిండికి గాను ఎంత పంటసేల అవసరం అయిందీ అంచించారు

వారి లెక్కలప్రకారం ప్రపంచ జనాభా ఇప్పుడు 240 కోట్లదాకా వుంది. అంటే పాలకు సమానంగా 2 కోట్ల 50 లక్షల చొప్పున పెరుగుదల చూపుతున్నదన్నమాట. పోతే ప్రతి మనిషికి తిండికి ఎట్లా లేదన్నా 2½ ఎకరాల పొగుబడి సేల వుండాలి ఈ లెక్కల ప్రకారం ఇప్పుడు ప్రపంచంలో పొగుబడిలో వున్న సేల ఆధారం 560 కోట్ల మందికి ప్రమాణమే బ్రతకగల్గుతారు. అయితే సంవత్సరానికి రెండుకోట్ల పెరుగుదలతో ఈ సేల ఎంతకాలమో ఇట్లా సరిపోదని వారి అభిప్రాయం.

సయ్యద్ నాసిర్ అలీకి ఉరిశిక్ష

నల్గొండ - మేదక్ ప్రత్యేక సెషన్సు జడ్జితీర్పు

హైదరాబాదు, ఏప్రిల్ 14 పలపాక పూర్వ తాలూకాదారు, బీబీనగర్ దొమ్మరికులలో ముద్దాయి అయిన సయ్యద్ నసీర్ అలీకి నల్గొండ, మేదక్ ప్రత్యేక సెషన్సు జడ్జి మరణశిక్ష విధించారు 1948 జనవరి 9 వ తేదీ ముద్దాయి యోగన్న అనే ఒక ఉపాధ్యాయుని, లక్ష్మీనరసింహారెడ్డి అనే కమ్యూనిస్టు గూఢచారిని కాల్చి చంపేసిన

ఈకోర్టుజారీ మరొక కేసులో నల్గొండ పూర్వ తాలూకాదార్ సయ్యద్ మహబూబ్ హుసేన్, చిత్యాల పూర్వ సబ్ ఇన్‌స్పెక్టరు సయ్యద్ సిద్దికీ అనువారికి యావజ్జీవ శిక్షలు విధించారు ఈముద్దాయిలు పోలీసుచర్యకు పూర్వము 20 మంది హిందువులను హత్యగావించారు ఈకేసులో మరి 6 మంది ముద్దాయిలు పరారీలో వున్నారు (స్వ వి)

వెలంపల్లి వద్ద కొరుప్రమాదం

ఒంగోలు, ఏప్రిల్ 18 : బందరు పూర్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. వి నారాయణస్వామిగారు కారులో వెళ్లుతుండగా వెలంపల్లి వద్ద ప్రమాదము సంభవించి, తీవ్రముగా గాయపడిరి అవసరచికిత్స ప్రభుత్వ వైద్యశాలాధికారులు, స్థానిక ప్రయివేటు డాక్టర్లు జరిపిరి నేటి మధ్యాహ్నం కాయుడుగారిని మద్రాసుకు తీసుకొని వెళ్ళిరి (స్వ వి)

సంజీవ రెడ్డిగారికి కాంగ్రెస్ అధ్యక్షునిఅభినందన

విజయవాడ, ఏప్రిల్ 18 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు, సంజీవ రెడ్డిగారిని అభినందిస్తూ అ ఖిల భా కాంగ్రెస్ అధ్యక్షుడు టాండన్ గారు సందేశ మంపిరి

"కాంగ్రెస్ ప్రతిష్ఠను యినుమడింపచేసి, అయోమయావస్థలోపడిన ఆంధ్ర రాజకీయములో, సామరస్యం పృష్టించ వలసిన బాధ్యత మీపై ఉన్నది" అని టాండన్ గారు తమ సందేశములో తెలిపిరి. మద్రాస ప్రదేశ్ ముఖ్యమంత్రి పరిడిక్ రవిశంకర శుక్లా గారు కూడా రెడ్డిగారికి అభినందన సందేశ మంపిరి

పర్షియా నూనెగనుల ప్రాంతంలో అల్లర్లు

(1వ పేజీ తరువాయి)

లో ఉన్నవి అరాజ్యపు గవర్నరును పర్షియా రాజు, మంత్రివర్గము నిన్న బర్తరఫ్ చేశారు ఖుజిస్తాన్‌లో సైనిక శాసనం అమలుపరచే ప్రకటన ముసాయిదాను పర్షియా సెనేట్ నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది ఈ ముసాయిదాను ప్రతినిధులసభ ఈరోజున ప్రత్యేకంగా సమావేశమై పరిశీలిస్తుంది

గురువారంనాటి కొట్లాటలలో అబదాన్‌లో ముగ్గురు బ్రిటిషు పనివారు మృతిచెందినట్లు తెలుస్తున్నది

అబదాన్ ప్రాంతపు గవర్నరు జనరలు బర్తరఫు

టేహరాన్, ఏప్రిల్ 18 పెర్షియా చమురుగని ప్రాంతాల్లో జరుగుతున్న అల్లరులను అరుపులో పెట్టలేకపోవడం కారణంగా పెర్షియా ప్రభుత్వం ఈరోజ ఖుజిస్తాన్ రాష్ట్ర గవర్నరు జనరలు ఫీల్డ్లా బ్రిగేడియరు, కొంతమంది ఉన్నత సైనికోద్యోగుల్ని బర్తరఫు చేసింది ఉక్కుమనిషి అని పేరుకెక్కిన జనరల్ పాలక్తిని శాంతి భద్రతల సంరక్షణకై అబదాన్‌కు తక్షణమే పంపబడలేనని కూడా ప్రభుత్వం నిశ్చయించినదని అల్లరులను చల్లార్చడానికి తాము చేయదగిందంతా చేస్తున్నామని బ్రిటిషు రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెపర్డ్‌కు పెర్షియా ప్రభుత్వం హామీ యిచ్చింది

పర్షియా పార్లమెంటు

చమురుగని ప్రాంతంలో జరుగుతున్న అల్లర్ల విషయం చర్చించడానికి పెర్షియా పార్లమెంటు ఈరోజ రాత్రి రహస్య సమావేశం జరుగుతుంది

పరిస్థితి ఈరోజ నిన్నటికంటే అధ్వాన్నంగా వుందనీ, ఉత్తరాన రష్యాకు ఆనుకొని వున్న మరికొన్ని రాష్ట్రాల్లోకూడా సంక్షోభాలు ఇపుడు కొత్తగా ప్రారంభమైనాయనీ తెలుస్తున్నది

ఈ అల్లరులకంతా కమ్యూనిస్టులే కారకులని పెర్షియా జాతీయులు పలువురు అంటున్నారు. అబదాన్‌లో సాయుధ కవచ శకటాలు ఈరోజ ఒక ప్రదర్శనాన్ని చెదరగొట్టాయి

ఈరోజ అపరాహ్నం టేహరాన్‌లో పార్లమెంటు చౌకలో కమ్యూనిస్టులు ప్రదర్శనలు జరిపి బ్రిటిషు అమెరికన్ సామ్రాజ్యవాదులను నిరసిస్తూనూ, కమ్యూనిస్టు వ్యతిరేకులనూ ఉపన్యాసాలు చేశారు

బ్రిటిష్ పార్లమెంట్‌లో మారిసన్ ప్రకటన

లండన్, ఏప్రిల్ 18 పర్షియా చమురుగనుల ప్రాంతంలో నిన్న జరిగిన సంక్షోభాలలో ఇద్దరు బ్రిటిషువారికులూ, ఆరుగురు బ్రిటిషు పౌరులూ చనిపోయినారని విదేశాంగ మంత్రి మారిసన్ పార్లమెంటులో యీ వేళ ప్రకటించారు "చనిపోయినవారిలో కొందరు కసపులు కూడా వున్నారు ఒక ఇటాలియన్ పౌరుడూ 9 మంది పెర్షియన్లూ నిహతులైనారు 11 మంది పెర్షియన్లు గాయపడ్డారు

అబదాన్‌కు అదనపు సైన్యం ఉరికించబడిందనీ, సాయుధ కవచ శకటాలుకూడా బయలుదేరి వెడుతున్నాయనీ మారిసన్ చెప్పారు

బ్రిటిషు ప్రభుత్వం అక్కడి స్థితిగతులను రెండు కళ్లకు కనిపెడుతోంది బ్రిటిష్ పౌరుల మానప్రాణాలనూ ఆస్తినీ సంరక్షించడానికి అవసరమైన ఏ చర్య అయినా సరే జరపడానికి బ్రిటిషు ప్రభుత్వం సిద్ధంగా వుంది

బ్రిటిష్ పౌరులు ధనప్రాణాలకు వీరంకష్టం జరిగితే దాని జవాబ్దారీ అంతా పెర్షియా ప్రభుత్వంమీదే పడుతుంది

బ్రిటిష్ యుద్ధనౌకలు పెర్షియాకు పంపించబడినాయనీ ప్రతిఘటనకు ఉపకారపడు ఆంధోనీ ఈడెన్ ప్రశ్నించగా, ఈ విషయం ఆలోచనలో వుందని అందువేత దీన్ని గురించి ప్రస్తుతం తానేమీ చెప్పజాలనని మారిసన్ అన్నాడు

యుద్ధనౌకల్ని పంపడం ఏమాత్రం అవసరం అని తోచినా తప్పక వెంటనే పంపుతామని హామీయిస్తారా అన్నప్రశ్నకు అవసరమని తోచిన ఏ చర్య అయినాసరే తక్షణమే అమలుజరపడానికి ప్రభుత్వం సిద్ధపడిందని మారిసన్ హామీయిచ్చాడు

"ఇరాక్ పెట్రోలియమ్ కంపెనీని జాతీయం చెయ్యాలి"

బాగ్దాద్, ఏప్రిల్ 18 ఇరాక్ పెట్రోలు పరిశ్రమను జాతీయం చెయ్యాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు 18 మంది ప్రభుత్వానికి ఈ వేళ ఒక మహజర్నామా దాఖలు చేశారు

"మన పెట్రోలు పరిశ్రమను కాపాడుకోవాలి అంటే దానిని జాతీయం చేయడం తప్ప మార్గాంతరం లేదు ఈ లక్ష్యాన్ని సాధించడానికి పార్లమెంటు సభ్యులమైన మేమూ మా సర్వశక్తులూ ప్రయత్నిస్తాము" బగ్దాదానికి అధికారరీత్యా నిర్మాణంచబడిన ఎక్స్ఛేంజీ రేటును బట్టిగాక మార్కెటులో నున్న రేటుమీదబట్టి రాయల్టీ యివ్వాలంటూ ఇరాక్ ప్రభుత్వం ఇరాక్ పెట్రోలియమ్ కంపెనీకి ఈ మధ్య వుత్తర్వు చేసింది ఈ వివాదాన్ని పరిష్కారం చేసుకోవడానికి ఇరాక్ ఆర్థికశాఖ డైరెక్టరు నజీమ్ అహమదీ ఇటీవల లండన్ వెళ్లారు.

కథానికలపోటీ: తెలుగు కథకు ద్వితీయ స్థానం

పాలగుమ్మిపద్మరాజుగారికిబహూకృతి

చెన్నపట్నం, ఏప్రిల్ 15 'హిందుస్థాన్ టైమ్స్' పత్రిక జరిపిన భారతీయ కథానికల పోటీలో శ్రీ పాలగుమ్మి పద్మరాజుగారి కథ 'గాలివాన' ద్వితీయ స్థానాన్ని పొందింది. తెనుగు కథానికల పోటీని 'హిందుస్థాన్ టైమ్స్' సూచనపై ఆంధ్రపత్రిక నిర్వహించి 'గాలివాన' కథతో పాటు మరి మూడు కథానికలను ఎంచి భారతీయ కథానికల పోటీకి పంపిరది 'హిందుస్థాన్ టైమ్స్' ఇపుడు భారతీయ కథానికల పోటీలో మొదటి రెండు స్థానాలను పొందిన కథానికలను ప్రణయ కథానికల పోటీకి పంపెను

పద్మరాజుగారి 'గాలివాన' ఎన్నికైనట్లు 'హిందుస్థాన్ టైమ్స్' సంపాదకుడు శ్రీ జెవదాస్ గాంధీ ఆంధ్రపత్రికా సంపాదకులకు నేడు తెలియజేశారు

1950 ఆగస్టు ప్రాంతంలో ప్రపంచకథానికల పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు కథకులను హెచ్చరించినప్పుడు విశ్వసాహిత్యంలో తెలుగు కథానికలకు, తెలుగు కథకులకు స్థానం వున్నదిన్న విశ్వాసంతోనే ఆంధ్రపత్రిక ఆ పోటీని ప్రారంభించి లోకం యెరిగినవిమర్శకులచేత ఆ పోటీకి వచ్చిన కథలను పరిశీలింపించి, అందులో మేలికథలను అఖిలభారతంగా జరిపిన పోటీకి పంపింది

ప్రపంచ విస్తృతంగా ఈ కథానికల పోటీలో ఎవరు నెగ్గింది? ఎవరు ప్రథమ గణ్యులయినది? 1951 అంతానికిగాని తేలదు ఈ లోపల ఈ పోటీలో పాల్గొన్న 21 దేశాలలో ఒకటి రెండుగా నిలిచిన మేలి కథలను ఆ పోటీకి పంపుతారు. మన దేశంలో జరిగిన ఈ పోటీలో ఒక తెల్లం కథకుని కథ రెండవ కథగా యెంచబడటం, భారతి సాహిత్యంలో తొలకా, విశ్వసాహిత్యంలో గూడా తెలుగు కథానికలు నిలబడగలవని, కథకులు తలయెత్తుకొని తిరుగగలరని, నిరూపిస్తున్నది అంటే ఆంధ్రపత్రిక ఏవిశ్వాసంతో పోటీని నడిపించిందో, ఆ విశ్వాసం వట్టిమాటకాదని రుజువు అయింది

అఖిల భారతంగా జరిగిన పోటీలో రెండవ బహుమానానికి నిలబడిన తెలుగుకథ "గాలివాన" అన్నది. శ్రీ పాలగుమ్మి పద్మరాజుగారు రాయ కథను బ్రాహారు తెలుగుపాట పద్మరాజుగారినే యెరుగని వారు వుండరు 1915 జూన్ 24 వ తేదీనాడు తణుకు తాలూకా తిరుపతి పురంలో ఆయన జన్మించారు వారి ప్రథమ రచన ఇంగ్లీషులో జరిగింది "Poet of the Spring" అని, అది ఒక వ్యాసం త్రివేణి పత్రికలో ప్రచురితమైంది అనంతరం ఆయన కథలు వ్రాయడం మొదలు పెట్టారు. భారతి, ఆంధ్ర భారతి పత్రికలలో ఆ కథలు చాలా ప్రకటితములైనాయి 'కూలిజనం' అన్న పేరుతో కొన్ని కథలను ఆ తరువాత వారు ప్రకటించారు కొంత అనువాద సాహిత్యం గూడా వీరిదివుంది అందులో ముఖ్యంగా పేర్కొనదగింది 'చచ్చిపోయిన మనిషి' అన్నది ఇది డి హెచ్ లారెన్స్ కథపుస్తక రూపంగా వెలువడింది యుగ సంధి అన్న పేరుతో టర్గెనీవ్ అన్న రష్యన్ నవలా రచయిత వ్రాసిన మరో నవలనుగూడా వీరు అనువదించారు వీరు ఒక నాటకము, కొన్ని నాటికలను గూడా వ్రాసారు అవి ఇంకా ప్రకటితాలు కాలేదు నాటకంపేరు 'కలియుగదాసులు' నాటికలు (1) డాక్టర్ల వృత్తి (2) లోకము - జాకము ఇవిగాక మరి రెండు నాటకాలను, 'కాలికింద మట్టి' అన్న నవను వీరు త్వరలో వ్రాస్తున్నారు

శ్రీ పద్మరాజుగారు ఇవ్వకం శ్రీకుమారం కాలేజీలో రసాయన శాస్త్ర అధ్యాపకులుగా పని చేస్తున్నారు. అంటికు పూర్వం పిఠాపురం రాజావారి కాలేజీలో పని చేస్తూ వుండేవారు

శ్రీ పద్మరాజుగారి ఈ కథ ఈ పోటీలో రెండవదిగా గణింపబడుటతో భారతి దేశం లో తెలుగు కథానికల ప్రతిపత్తి ఏమిటో వ్యక్తం అవుతున్నది. ఈ పోటీలో అన్ని రాష్ట్రాలవారు పాల్గొన్నారు, హిందూస్థాన్ టైమ్సు పత్రిక ఈ పోటీని నడిపించింది రాష్ట్రాలలో జరిగిన పోటీలో నెగ్గినవారికి ఏ పత్రిక ఆ పోటీని నడిపిందో ఆ పత్రిక కొంత పారితోషికాన్ని ఇస్తుంది తెలుగుదేశంలో ఆంధ్రపత్రిక ఈ పోటీని నడిపింది అఖిలభారతంగా ఈపోటీని నడిపిన హిందూస్థాన్ టైమ్సుకూడా విజేతలకు ఎంచిన మొదటి ఎనిమిది కథలకు కొంత పారితోషికాలు ఇస్తుంది. శ్రీ పద్మరాజుగారికథ రెండవదిగా ఎంచబడిందానికి బహుమానం యివ్వగిరి కూడాయిలు

ప్రపంచ విస్తృతంగా జరుగుతున్న ఈ పోటీలో 21 దేశాలు పాల్గొంటున్నాయి ఈ 21 దేశాలనుంచి రెండు రెండుమంచికథలను ఎంచవ ఆపోటీకి పంపుతారు అందులో ప్రథమంగా నిలిచిన కథకు న్యూయార్క్ హెరాల్డు ట్రిబ్యూన్ పత్రిక కొన్ని వేలడాలర్లు బహుమానం ఇస్తుంది తక్కిన మేలికథకులు గూడా ఏవో పారితోషికాలు వుంటాయి ఇందులో పారితోషికాలనుగూర్చి విచారణ కాదు మనకు కావలసింది ప్రపంచ సాహిత్యంలో కథానికల మేరకు ఏదేశం తోడుత్తు ఎంతకి? విశేషం ప్రతిభ ఎంత అని అంచనా కోరడం అన్నది ముఖ్యం శ్రీ పద్మరాజుగారికథ, ఆ పోటీలో గూడా నిలబడి, తెలుగుసాహిత్య వాసనను అంతర్జాతీయ జాబ్జ్యయ విధులకు ఎక్కించగలదనే ఆశిస్తున్నాం.

మైసంపాదు కమ్యూనిస్టు దాడికి తెను

మిగిలిన తుగ్గురు ముద్దాయిలకు జామీను

ఒంగోలు, ఏప్రిల్ 18 : మైసంపాదు కమ్యూనిస్టుదాడి కేసులో లోగడ జామీను నిరాకరించబడిన ముగ్గురు ముద్దాయిలకు కూడా జామీను యిచ్చారు ముద్దాయిల తరపున శ్రీ అల్లూరి రామచంద్రరాజుగారు వాదించినట్లు తెలుస్తున్నారు (స్వ వి)

ప్రత్యేక పార్టీ స్థాపనకు అధిక సంఖ్యాకుల నిర్ణయం

ప్రకాశం గారితో అనుచరుల చర్చలు

మదరాసు, ఏప్రిల్ 15 శ్రీ యుత్ జ రంగ, కొమ్మారెడ్డి సూర్య నారాయణ, అడుసుమిల్లి కుప్రకాశ్యేశ్వర రావు, గొడుకు లక్ష్మన్న గార్లు విజయవాడనుండి మదరాసు వచ్చిరి

శ్రీ గొడుకులచ్చన్న మున్నగువారు కొందరు ప్రకాశము గారిని ఉదయము "ప్రజాపార్టీ స్థాపన సందర్భమున తీర్మాన వివరములను గురించి చర్చించిరి తీర్మానము తయారైన జనియము, పార్టీ ఉద్దేశ్య ప్రణాళికను అతిరుకుణములో చేయవలసిన సవరణలు చేసి రంగాగారు వేటిరాత్రిల్లో వెళ్లిలోగా ప్రకాశము గారిని చందర్శించి, సంప్రదించి పత్రికలకు విడుదల చేయుదురని తెలియుచున్నది

విజయవాడలో శ్రీ కాళేశ్వరరావుగారి ఇంట్లో జరిగిన సభలో "ప్రజా పార్టీ స్థాపనకు అధికసంఖ్యాకులు నిర్ణయించినట్లున్నూ, దానికి ప్రకాశంగారు అధ్యక్షులుగను, రంగాగారు ఉపాధ్యక్షులుగ వుండుటకు తీర్మానమైనదని కూడ తెలియుచున్నది

కాంగ్రెసును వదలి పేరుపార్టీ పెట్టుటలో తొందరపడకూడదనియు, కాంగ్రెసును విడిచి వెళ్లి పేరుపార్టీలు పెట్టినవారందరు భంగపాటు పడినారనియు, కనుక ఈ విషయమున్ను జాగ్రత్తగ ప్రశాంతముగ దూరదృష్టితో నిర్ణయము చేయుట మంచిదని కొందరు హితవు పలికినట్లు తెలియుచున్నది కాని అధిక సంఖ్యాకులు పేరుపార్టీ పెట్టుటకు నిర్ణయించినట్లు తెలియుచున్నది.

శ్రీ ప్రకాశం పంతులుగారు నిన్న ఉదయము బందరు సౌరబయూ ర్తిగారితో చర్చించిరి ఇవ్వాళ ఉదయము వెనుక "ప్రజాపార్టీకి చెందిన శ్రీ పిఠాపురం యువరాజాగారు ప్రకాశంగారితో కొంతసేపు చర్చించిరి ప్రకాశంగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి తీర్మాన వివరములు గురించి అడుగగా రంగాగారితో సంప్రదించి సాయంత్రము లోపల తీర్మానమును పత్రికల వారికి అందజేయుదుమని తెలిపిరి

శ్రీ యుత్ శంకరరెడ్డి గారిని విచారించగా ప్రజా పార్టీలో చేరే విషయమై ఇంకొంత వేచి నిర్ణయించుకొనవలసియున్నదనియు, కర్నూలు జిల్లా మిత్రులతో సంప్రదించ వలసి యున్నదనిరి

రాజీనామాలకు రంగా అనుచరుల నిరాకరణ?

రాష్ట్రకాంగ్రెస్ కార్యాలయానికి కాగితాలేవీ అందలేదట

విజయవాడ, ఏప్రిల్ 15 ఇటీవ

'దక్షిణరైల్వే' ప్రారంభోత్సవం

పునర్వ్యవస్థీకరణవల్ల సామర్థ్యం గానీ సౌకర్యాలుగానీ తగ్గవని రైల్వేమంత్రి హామీ

మదరాసు, ఏప్రిల్ 14 యం యస్ యం రైల్వే, యస్ ఐ రైల్వే, మైసూర్ రైల్వేలను ఏకముచేసి దక్షిణరైల్వేగ ఏర్పాటుచేయుటతో దక్షిణభారత రైల్వేల చరిత్రలో నూతన అధ్యాయము ప్రారంభమయ్యెను

ఇవ్వాళ సాయంత్రము భారత రవాణా మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు దక్షిణ రైల్వేను ప్రారంభించుచు సమర్థత, సౌకర్యములు తగ్గకుండా తనఖజానాత్తు తీసుకొనబడినదని చెప్పి పునర్నిర్మాణంపల్ల పెద్ద పెట్టుబడి పెట్టబడింది తిగ్గింపు వుండదని పనివారలకు హామీ యిచ్చిరి

దక్షిణ రైల్వే ప్రారంభోత్సవ సందర్భమున పోర్టుక్లబ్‌లోని యం యస్ యం రైల్వే కోర్యాలయము చక్కగా అలంకరించబడెను గవర్నరు, శ్రీ గోపాలస్వామిఅయ్యంగారు, శ్రీ కె. సంతానం, శ్రీ కె ఆర్ రామానుజం, రైల్వేబోర్డు అధ్యక్షుడు ఎఫ్ స్మిత్‌ద్వార్ పలువురు ప్రముఖులు హాజరైరి

కొత్త రైల్వే పటముమీద "దక్షిణరైల్వే" అనివున్న అక్షర దీపములను మీటనొక్కి జ్వలింపచేసి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు ప్రారంభోత్సవము జరిపిరి ఈ పటము మీద దక్షిణ రైల్వేలోని కొన్ని ముఖ్య కేంద్రములు చిన్న దీపములద్వారా ఉదివరించుబడెను.

ఆఫీసు భవనములు, సెంట్రల్ స్టేషన్ గోపురము మీద యం యస్ యం ఆ పేరుటలు తీసివేసి "దక్షిణ రైల్వే" యని అమర్చిరి

ఉదయం మేనేజరు శ్రీ కె రామానుజం గవర్నరుగారికి స్వాగతమిచ్చి అధ్యక్షత వహించగోరిరి

గవర్నరు గారిట్లు చెప్పిరి గత నూరేండ్ల రైల్వేచరిత్ర ఒడుదుడుకులతో కూడినదియనా మొత్తముమీద క్రమాభివృద్ధి కనిపించుచున్నది యుద్ధకాల చిక్కులనుండి మళ్ళయుగ స్వాతంత్ర్యము వచ్చిన తరువాతి ముఖ్య రైల్వేలు శీఘ్రముగ పుంజుకున్నవి ఉద్యోగులకు రైల్వేపాలకులను అభినందించవలసియున్నది. రైల్వేల జీతభత్యాలకు పలుమార్లు సమీక్షలు వుండినవి ఇంతపెద్ద శేషములో రైల్వేలు చొలుముఖ్యమైన రవాణాయే గాక విద్యుత్ ఆర్థిక సౌష్టవమునకు ఆధారములు ఈ విషయము దక్షిణాది వారికి ప్రత్యక్షమే ఆహార సేకరణయే గాక దానిని ఒకచోట నుండి మరొకచోటకు రవాణాచేయుట చాల అవసరము. ఆదుకుకు శీఘ్రరవాణా సౌకర్యము పుడవలెను ఈ విషయములో సంపూర్ణ సహకారమిచ్చినందుకు రైల్వేవారిని అభినందిస్తున్నాను. ఈ నూతన ఏర్పాటువల్ల రైల్వేల సమర్థత హెచ్చవలయి ప్రజలకు సౌకర్యాలు ఎక్కువకాగలవని ఆశించుచున్నామని

శ్రీ కె సంతానముగారు ప్రసంగించుచు భారతప్రభుత్వము జారీచేసిన జీతభత్యాదులు కార్మికులను విమర్శించిరి

రైల్వే అభివృద్ధికి గాను అస్సామును రైల్వేతో కలుపుటయేగాక ఇంజనుల నిర్మాణమునకు చిత్తరంజన్ కర్మాగారము, కంద్లా ప్రాంతపు అభివృద్ధిచేసి రైల్వేతో కలుపుట చెప్పుకొనతగినది రైల్వేల పునర్నిర్మాణ ఘనత శ్రీ గోపాలస్వామి గారికి ఇవ్వవలసి యున్నది స్వేచ్ఛమార్పులు అవసరము లేదందువ మొదటి దక్షిణాది రైల్వేల సమీకరణకు పూనుకొనుట జరిగినది ప్రతి జోన్ స్వయంపూర్ణము సమగ్రముగ వుండగలదనిరి

రైల్వేబోర్డు చైర్మన్ శ్రీ భద్వార్ భారత రైల్వేల చరిత్రను సమీక్షించి దక్షిణాది రైల్వేల సమీకరణవల్ల కలిగే ప్రయోజనములను వివరించిరి.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఇంకనూ ఇట్లు చెప్పిరి దక్షిణ రైల్వే 2 లక్షల నడదారు పైళ్లలో సుమారు 8 కోట్ల 40 లక్షలజనమునకు ఉపయోగక్రమగ వుంటుంది సంవత్సరములో మరిరెండు కోట్లజనం పెరుగుదల సంభవించవచ్చు ఈ విధముగ దక్షిణ రైల్వే జ్యాతా దక్షిణ భారత ప్రజల సంపద సౌభాగ్యము వృద్ధి అవుతుందని విశ్వసించుచున్నాను సమర్థత కార్యక్రమములకు భంగం కలుగకుండా ఈ మార్పు జరుగుతుంది మూడు వరకగత ఉద్యోగుల పనియారిటీని నిర్ణయించుటకు మూడు రైల్వేలకు చెందిన ఉద్యోగులతో ఒక కమిటీ ఏర్పడుతుంది రైల్వే యూనియన్ ప్రతినిధులు దీనికి సలహా ఇచ్చేవరు క్లాసు 1, 2, ఉద్యోగులను గురించి రైల్వేబోర్డు వారు ప్రత్యేకముగ ఏర్పాటు చేయుదురు పునర్వ్యవస్థీకరణ ఫలితముగా పెద్ద పెట్టున శిబ్బంది తగ్గింపు జరుగదు. ఈ మార్పు ఫలితంగా జయాపజయములు ఉద్యోగులు, సిబ్బందిమీద ఆధారపడి ఉంటుంది. ఈ మార్పుకు అనుగుణముగ స్థానిక సలహా సంఘములను, రైల్వే యూనియనులను మార్చవలసి వుంటుంది ప్రతి జోన్‌కు ఒక కేంద్ర సంస్థను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు రైల్వే కలుగు గురించి సలహా పొందుట గురించి ఆలోచించతగినదనిరి

రివర్స్ అధ్యక్షుడు డా॥ కాశీంద్ర ప్రసాదు ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, మదరాసు గవర్నరు, ముఖ్యమంత్రి శ్రీ కె యస్ కుమారస్వామిరాజా మొదలగు వారి నుండి సందేశములు వచ్చినవి శ్రీ కె రామానుజము అభినందనలు తెలిపిరి

ఈ సందర్భమున "దక్షిణరైల్వే" అనే సచిత్ర సమాచార గ్రంథమును ప్రచురించిరి ఇంగులో ప్రముఖుల సందేశములు గలవు దీనితోపాటు జనరల్ మేనేజరు శ్రీ రామానుజంగారి వివరణనుకూడ అందజేసిరి.

మదరాసు కలకత్తాల మధ్య జనతా ఎక్స్‌ప్రెస్

మదరాసు, కలకత్తా మధ్య జనతా ఎక్స్‌ప్రెస్ నడపుట గురించి ప్రభుత్వమువారు యోచన చేయుచున్నారని రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ కె సంతానం తెలిపి ఈ విషయము దక్షిణ రైల్వే కార్యాలయములో విలేఖరులతో తెలిపిరి.

దీని తరువాత బొంబాయి - బరోడా, సెంట్రల్ ఇండియా, కాఠియావార్ భిక్షనీర్ సౌరాష్ట్ర రాజస్థాన్ డివిజనులను కలిపి ఒక జోన్ క్రింద ఏర్పాటు అవుతుందనికూడ శ్రీ సంతానం విల్లడించిరి.

రైల్వేల మంత్రికి అల్పాహార విందు

రైల్వేల మంత్రి శ్రీ యస్ గోపాలస్వామి అయ్యంగారి గౌరవార్థం అఖిలభారతసంఘము తరపున జూన్ మదరాసు క్లబ్ ఆవరణలో అల్పాహారవిందు దోసగబడెను కజానా ఉపమంత్రి శ్రీ కె సంతానంకూడ హాజరైరి మంత్రులు జడ్జీలు, ప్రధాన న్యాయమూర్తి ప్రభుత్వోద్యోగులు, శాసనసభ్యులు వర్తక ప్రముఖులు పలువురు వచ్చిరి. శ్రీ బి గోయంకా శ్రీ గోపాలస్వామి అయ్యంగార్‌ను పుష్పమాలాంకృతులు చేసిరి శ్రీ అయ్యంగార్ అల్పాహారమునంతరము వచ్చినవారితో కలిసి మెలిసి ఇష్టాగోష్ఠి చర్చలు జరిపిరి

'స్వతంత్ర జాతికి స్వయం సామర్థ్యం అవసరం'

నెహ్రూ హెచ్చరిక కొండీశ్వర నగర్‌కు శంకుస్థాపనోత్సవం

ఢిల్లీ, ఏప్రిలు 18 నేడు ఢిల్లీ కాంది శీకుల ఆవాసముగా ఉంటున్న రాజేంద్ర నగరుకడకు విఖ్యాత జాతకర్షుడైన సేటు గంగాశాలాగారి చేరిట నిర్మింపబడు గంగా శాల ఆస్పత్రికి ఇండియా ప్రభుత్వ ప్రధాని పండితి జవహర్‌లాల్ నెహ్రూగారు శంకుస్థాపన చేయుచు యిలా అన్నారు

స్వయం సహాయము, స్వయం సామర్థ్యము బాగా అలవాటు చేసుకోవలెను. ఏ జాతియైనను వృద్ధిలోనికి రావలెనంటే క్షీణదశ నొందడంగానీ, ఆ జాతియొక్క అంతర్గత శక్తి పాతుర్భావములనుబట్టి ఉండును. ఇతర జాతులమీదను ఆధార పడినవారి మీదను ఆదారపడి యుండుటవల్ల ఏ జాతియు సంకల్పబలము క్షీణించును. కనుక విదేశాల సహాయముపై ఆధారపడియుండరాదు

ఇతర దేశాలు మనకు సహాయం చేయుటకు అంగీకరించి పూనుకొనుచున్నప్పటికీ, అటువంటి సహాయం మనకు లభింపక అశాంతిగల కలిగిన సంఘర్షణలో మనదేశము చాలా దురవస్థలపాలై దుర్బలము కాగలదు భారతదేశము విభజన చేయబడుటవల్ల అనేక చిక్కులు కల్పింపబడినవి కాందిశీకులైన జనులు కష్టములకోర్చి ధైర్యముగా నిలువబడగల్గుట ప్రశంసనీయము.

సుప్రసిద్ధ జాతకర్షుడైన సేటు గంగారాము గారు ఏర్పాటుచేసిన ధర్మనిధి మూలకగా యీ ఆస్పత్రి నిర్మింపబడుటవల్ల వారిపేరుతో దీనిని చిరకాలంపాటు శోభస్కరముగా నున్నది

ఈ ఆస్పత్రిని నిర్మించుటకు రు 8 లక్షలు అగునని అంచనా వేయబడెను ఇందులో రూ 3 లక్షలు ఇండియా ప్రభుత్వము కొందిశీకుల పునరావాసశాఖపారిచే మంజూరు చేయబడెను

కాంగ్రెస్ ఉన తాశయాలు: స్వార్థత్యాగ దీక్ష

మైసూర్ కాంగ్రెస్ వాదులకు టాండన్ ఉద్బోధ

బెంగుళూరు, ఏప్రిల్ 14। కాంగ్రెస్ మహాసభ ఉన్నతాశయములను, స్వార్థత్యాగమును, కష్ట సహిష్ణుత, ప్రజాసేవ అను ఆశయములను నిలబెట్టవలసినదని కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ దాస్ టాండన్ గారు యిచ్చట మైసూరు సంస్థాన కాంగ్రెస్ వర్కర్ల సభలో సమవస్థీకరించుచు ఉద్బోధించిరి

కేరళ మంత్రివర్గ విభజనమును పరిష్కరించుటకు తిరువాంకూరు పర్యటించు పురుషోత్తమదాసు టాండన్‌గారు, కళా వెంకట్రావు, డా॥ హెచ్ సి ముఖర్జీగారలతో సహా నేటి సుధ్యాహ్నమున విశాఖపట్నములో యిచ్చటికి విచ్చేసిరి ఆదివారమునాడు ఉదయము అధ్యక్షులుండును, వారి బృందమును ట్రివేండ్రమునకు బయలుదేరి వెళ్లెదరు

కాంగ్రెస్‌లో నీతి నియమములను మెరుపొందించ కలసినదని కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు తన కరి మీ మ ములు ఉపన్యాసములో కాంగ్రెస్ వర్కర్ల సుద్బోధించిరి

'బి తరగతి కాంగ్రెసులపై అజమాయిషీ చేయు అధికారము రాజ్యాంగ విధానము ద్వారా కేంద్రమునకు చేకూరుచున్నదని బ్రిటిష్‌వారి కాలములో సైతము అర్థమయినది కాంగ్రెసుగా నెంచబడుచుండిన మైసూరుకు అజమాయిషీ యెంతమాత్రము సమ్మతము కాదని, కేంద్రమునకిట్టి అధికారముండుటవల్ల భారత రాష్ట్రములకంటె మైసూరుకు తక్కువ స్థానమిచ్చుచున్నారని మైసూరుప్రజలు తలచుట సంభవించు చున్నదని సభలో అధ్యక్షులకి మనవిచేసిరి ఇది ఉద్దేశపూర్వకముకాదని శ్రీ టాండన్‌గారు చెప్పిరి 'బి' తరగతి రాష్ట్రములలో అజమాయిషీ అవసరమైన రాష్ట్రములనేకము లుండె నని.

నవంబరు డిసెంబర్లలో దేశవ్యాప్తంగా ఎన్నికలు

రాష్ట్రాల సంసిద్ధత • అంబేద్కర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 1951 నవంబర్, డిసెంబర్‌లలో ఎన్నికలు జరపటానికి అన్ని రాష్ట్రాలూ సిద్ధంగా ఉన్నవని న్యాయశాఖా మంత్రి డా॥ అంబేద్కర్ నేడు పార్లమెంటులో సందేహయ్యగారి ప్రశ్నకు జవాబిస్తూ విల్లడించారు

ఆనియోజక స్థానాల నిర్ణయాన్ని గురించి భారత రిపబ్లిక్ అధ్యక్షుడు యింకా ఉత్తరవులను చేయలేదు. అవి త్వరలోనే వెల్లడవుతాయని భావిస్తున్నాను" అని ఆయన విల్లడించారు

ఇండియా వ్యాపారం

"1949 అక్టోబర్ నుంచి 1950 డిసెంబర్ వరకూ ఇండియా బ్రిటన్‌కు నుంచి 147 కోట్ల రూపాయిల విలువగల దిగుమతులనూ, ఆమెరికానుంచి 138 కోట్ల రూపాయల దిగుమతులనూ తెప్పించుకున్నది ఈ వ్యవధిలో జరిగిన ఎగుమతి దిగుమతుల ఫలితంగా బ్రిటనుకు 56 కోట్ల రూపాయల ఆదాయం అమెరికాతో వ్యాపారపు వల్లమటుకు 85 కోట్ల రూపాయల మిగులు వచ్చినది" అని ఆర్థికమంత్రి దేశముఖ్ విల్లడించారు

గ్రామాలకు బ్యాంకింగ్ సౌకర్యాలు

గ్రామాలకు బ్యాంకింగ్ సౌకర్యాలను చేకూర్చే విషయమై రాజ్ కన్వర్ గారు అడిగిన ప్రశ్నకు ఆర్థికమంత్రి జవాబిస్తూ ఈ కింది అంశాలను విల్లడించారు.

"గ్రామీణ బ్యాంకింగ్ విచారణ సంఘం శిఫారసులమీద ఇప్పటికే కొన్ని నిర్ణయాలు చేయబడినవి ఆ సమస్యకు సంబంధించిన వివిధ వర్గాలతోనూ సంప్రదిస్తూ, సమస్య పరిశీలింపబడుతున్నది బ్యాంకులను పల్లె ప్రాంతాల్లో నెలకొల్పే విషయమై బ్యాంకింగ్ సంస్థలూ, మరికొన్ని విషయాల్లో శాస్త్రీ ప్రభుత్వాలూ చర్య తీసుకోవలసి ఉంటుంది గ్రామ ప్రాంతాలకు అప్పు లిప్పించే విషయమై చర్చించవలసిన భారత రిజర్వ్ బ్యాంకు ఒక సమావేశాన్ని జరిపింది అభ్యర్థుల సేకరణలు కూడా పరిశీలించ బడుతున్నవి

గ్రామీణబ్యాంకింగ్ కార్య క్రమంలో పోస్టాఫీసులు ధరించగల పాత్రమునుగురించి తంతి తపాలాశాఖవారు పరిశీలిస్తున్నారు

ఇంపీరియల్ బ్యాంక్ భవిష్యత్తును గురించి కూడా రిజర్వ్‌బ్యాంక్ ఆలోచిస్తున్నదనీ, రిజర్వ్ బ్యాంకు సలహాప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ఆయన విల్లడించారు

కాంగ్రెస్ సేవాదళం వారి వద్దకు పాతులు

జి ఒ.ని ఎల్ అప్పారావుగారి ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 14 ' ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక సందర్భంలో, కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్లయిన కొందరివద్ద కురదుగుండ్లునిండిన 4 తుపాకులను పోలీసు వారు స్వాధీనపరచు కొన్నట్లు, 18 న తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురింపబడినవార్త నిరాధారమనీ, సదరు 4 తుపాకులు మందుగుండ్లు నింపబడినవి కావనీ, సేవాదళ జి ఒ నీ యల్ అప్పారావుగారు తెలుపుచున్నారు

ఈ విషయమై తాము జిల్లా పోలీసు సూపరింటెండెంటును విచారించగా ఆయన పెదుసులోపలితోనే మాత్రము, తుపాకులు మందుగుండ్లు నింపబడినవి కావని మాత్రము చెప్పితిరని, సమాధానమొసంగినట్లు అప్పారావుగారు తెలుపుచున్నారు.

కమ్యూనిస్టు కట్లోలములు సంభవించే ప్రాంతీయులైన కాంగ్రెసు వాలంటీర్లు తుపాకులు మరి పిటికి లైసెన్సుకున్నది అత్మ రక్షణార్థం కాంగ్రెసు సేవాదళంవారు తుపాకులను, కాంగ్రెసు పనిమీదగాని స్వంత పనిమీద వెళ్లినా విజయవాడకు వెంటతీసుకొని వస్తుట ఆచారము అయితే తాము మళ్లీ తిరిగి బయలుదేరువరకు, సేవాదళ కార్యాలయంలో ఉంచెదరు అలాగే 11 వ తేదీన గుంటూరు తుపాకులను వెంటబెట్టుకొని, సేవాదళ కార్యాలయంలో పెట్టిరి డ్యూటీలో ఉండగా యెవరూ తుపాకులు ధరించియుండ లేదు డ్యూటీ అయిపోయినతరువాత సాయంకాలం, మూ మూ లు మందుగుండ్లతో ఉంటూ, తుపాకులను తిరిగి వెంటపట్టుకొని వెడుతుండగా, కొందరి ప్రోద్బలంవల్ల పోలీసులు వీరి వద్ద తుపాకులు స్వాధీనపరచుకొన్నారు"అని అప్పారావుగారు తెలుపుచున్నారు

తొలకరి పలకరింపు

పట్టాభిగారి చిత్రపటావిష్కరణ

విజయవాడ, ఏప్రిల్ 18 ' ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు, నిన్న బాలభారతి సంఘములో, శ్రీ॥ పట్టాభి సీతారామయ్యగారి చిత్రపటమును ఆవిష్కరించిరి బాలభారతి సభ్యులు, పల్లకీపాట, భాజగీతములు పాడిరి ఏడిద కామేశ్వరరావు, బాలభారతి అధ్యక్షుడు జె శంకర్, కార్యదర్శి రామచంద్రమూర్తి, చిట్టి, వీరరాఘవయ్య, శాస్త్రాచారి, ముద్దా కృష్ణ రావు, సత్యనారాయణరావు, గంగరాజు, వెంకట్రాజు ప్రభృతులకు, తమ కార్యాలయమును గ్రంథాలయమును చూపి సత్కరించిరి స్వ. వి.

'క్రమశిక్షణకు లోబడలేనివారు కాంగ్రెస్‌ను వదలడం మంచిది'

విజయవాడసభలో కళా వెంకట్రావుగారి అభిభాషణ. రంగా, ప్రకాశంగార్ల వైఖరిపై సంజీవరెడ్డిగారి విమర్శ

విజయవాడ, ఏప్రిల్ 18 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన నీలం సంజీవ రెడ్డిగారిని అభినందించుటకు, నిన్న గాంధీ హైస్కూల్‌లో జరిగిన సభలో, కళా వెంకట్రావుగారు ప్రసంగించుచూ, క్రమశిక్షణకు లోబడి ఉండలేనివారు కాంగ్రెస్ నుంచి వైదొలగుట మంచిది అని చెప్పిరి, ఈ సభకు పర్వతనేని రాజుగారు అధ్యక్షత వహించిరి శ్రీయుతులు తాతాచారి, గంగరాజు, చిట్టి, మంతెన వెంకటరాజు, నూకల వీరరాఘవయ్య మొదలైన కాంగ్రెస్ ప్రముఖులు సభలో పాల్గొనిరి. పోతిన గణపతి రావుగారు సభికులకు స్వాగతం చెప్పిరి. స్వతంత్ర భారత యువజన సంఘం, అహింసా ప్రచారమండలి, కాపీ వడ్డింగి సంఘం, నగర కార్మిక కాంగ్రెస్ మొదలగు సంస్థల తరిపున సోదరులకు పూలదండలు వేసిరి

కళా వెంకటరావుగారు ప్రసంగించుచూ యిట్లనిరి

"ఇరవైయేళ్ళ యీ మధ్య ఏ నాడు అధ్యక్షుని ఎన్నికకు యింత కోలాహలం జరుగలేదు కొన్ని నూత్న రాజ్యాంగం క్రింద లభించిన స్వేచ్ఛా బాధ్యతలవల్ల, ప్రధాన రాజకీయ సంస్థయైన కాంగ్రెస్ వ్యవహారములలో ప్రజల శ్రద్ధ పుచ్చుకొనుట సహజం ప్రజాస్వామ్యసైజం కాని ఓడిపోయిన వారు గెల్చినవారిని అభినందించుటం, వారితో సహకరించుటలోనూ ప్రజాస్వామ్య లక్షణం ఇంగాందులో, లేబర్ పార్టీలో, టోరీలకు పార్టీ బలంలో, తేడా స్వల్పం కాని వారికి పంపిణీ యములపై గల అభిప్రాయ భేదములు ప్రజాతంత్ర వాతావరణమునకు కారణం మనకూ అటువంటి సత్సంప్రదాయములు యేర్పడవలెను ప్రజాస్వామ్యంలో పోటీలు తప్పవు అంతమాత్రమున క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించుట సమర్థనీయంగాదు అట్టివారు ఆ సంస్థను వదలి డేమోక్రటిక్ ఫ్రంట్, ప్రజా ఫ్రంట్ పేటుకోవచ్చు అంతేగాని తమ రాజకీయ ఆర్థిక ప్రయోజనాలకోసం, కాంగ్రెస్ నుంచి వైదొలగించుకోవలసుటకు తగిన కులపెద్దలైనవారికి నియమాన తప్పితే శ్రేయోగింపవలెను కాంగ్రెసులో యీటి పెద్దలుచేరి విశేషములు, సృష్టించుట హాస్యనీయంగాదు. ఇది ఒక్కటే దేశమును ఉద్ధరించగల సంస్థ దీనికి సంజీవరెడ్డిగారి అధ్యక్షత, సంజీవి వంటిది

పిమ్మట సంజీవరెడ్డిగారు ప్రసంగించుచూ, తాము, పిరక్టరాలుగారు, పిచ్చిశర్మగారు, మంత్రి పదవులను త్యజించి, మాతృసంస్థను సేవించుటకు వచ్చినవారమనిరి. "ఆ పదవులను మంత్రులను ప్రజాద్రోహులని మా పిశాచములు చున్నారు ఇలా గట్టిగా తిట్టేవారే, యీ వాడు దేశభక్తులు! మీ తిట్టేవారికంటే, మంత్రులు తక్కువ దేశసేవకులు తోచుచున్నారు వారి మంత్రిత్వం పోయింది అది చూసి వచ్చే టప్పటికి మేము దేశద్రోహులమైపోయాము! నేను చీరాలలో క్రిందటిసారి అధ్యక్షుని ఎన్నికలో ఓడిపోతిని అయినా ఓటమిని సంతోషంతో స్వీకరించాను ఓడిపోయిన తట్టుకు దిగటం యిష్టము చూచుమన్నాను నాకు వచ్చినవి 87 ఓట్లే అయినా 169 మంది నాకు ఓటుచేసినట్లే సంతోషించుచున్నాను పోరాటం అనో నేనూ సహకరించండి అని చెప్పితిని కాని, పోరు ఆగ్రహపరులుగా ఉంటే ప్రజాస్వామ్యం లేకుంటే లేదట! పోరు మరుగుజులుగా ఉంటే ప్రజా ప్రభుత్వం లేకుంటే లేదట! కుంగిపోకండి తాము గొప్ప పోరాటమే జరిగి భారం తగ్గినట్లే, ప్రజలు గమనించవలసిన. కాని, తాము గొప్పవారమని ఉపన్యాసములు దంచుట వీరం కాదు సంతోషము నుత్పాదకర్దు, నేనూ వాడు మరొకర్తే అగ్రత్తుడుగా ఎన్నుకొందాము అని అంటే, కాదు తనే ఉండవలెనట అయితే నేనేనా ఉండరానిది నేను ఎన్నికైతే నాకు మంత్రిపదవి పోవును అయినప్పటికి పోయేదేమీలేదే కార్యకర్తలలో సగం పదవులు యిచ్చెదమన్నా తృప్తిలేదట ఆలోచించుకొని 'ఏ పక్షపాతరహితమైన కార్యకర్తనని కాగలిగి విషయం పాయిదా చేసితిని ఇకనుంచీ నేనూ మీతో పాటు విజయవాడకుగానీ ఉండెదను మీకు కృతజ్ఞుడను" అని రెడ్డిగారనిరి

తరువాత అబ్బూరి సత్యనారాయణ రాజుగారు మాటాడుచూ, రంగా ప్రకాశంగారలు-సంజీవరెడ్డిగారితో సహకరించమని భిక్షిస్తుంటుకొనుట, శేలబిడిచి మాటాడుచేయుట అని, సంజీవరెడ్డిగారు, కార్యకర్తలలో సగం స్థానము లిచ్చెదమనిరి అలాంటి ఔదార్యమును, రంగాగారు, ఓడిన వారిపట్ల ఎన్నడూ చూపలేదనీ, అనిరి. కళా రావుగారి వందనములతో సభ ముగిసెను స్వ వి

చిత్తూరులో పోలీసు దర్యాప్తు

చిత్తూరు, ఏప్రిల్ 18। పి సెలలకు పూర్వము ఉచ్చికెట్టి పేరిలో పట్టణగలు జరిగిన వైశ్య స్త్రీ వేశ్యా వేరమున పూర్వపు దర్యాప్తులు మద్రాసు పోలీసు ప్రత్యేక శాఖవారు, చిత్తూరుజిల్లా సీ ఐ డి శాఖవారు జరుపుచున్నారు

చిత్తూరులో గానసభలు

స్థానిక శ్రీ రామవిలాస సభవారు శ్రీరామ నవమి సందర్భమున ఈ 10 నుండి 18 వరకు గానసభలు జరిపించిరి తిరుపతి పార్కుడల్ పోదరులు, చిత్తూరి శ్రీ వైద్యలింగం భాగవతులు కళాప్రపూర్ణ ద్వారం వెంకటస్వామి నాయుడు, శేషరావు, సుబ్బలక్ష్మగార్లు కచ్చేరీలు చేసిరి. శ్రీ రామవిలాస సభ కోషాధ్యక్షులు, మద్రాసు శాసన సభాధ్యక్షుడు ఆర్ వి రామకృష్ణ రాజుగారు బాలసరోజుల కార్యక్రమములకు హాజరై శ్రీ తరదాసాచార్యుల (ఎం ఎల్ ఎ) గాను వెంకటస్వామి నాయుడుగారి ప్రతిభను కొనియాడిరి.

నవంబరు డిసెంబర్లలో దేశవ్యాప్తంగా ఎన్నికలు

రాష్ట్రాల సంసిద్ధత • అంబేద్కర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 1951 నవంబర్, డిసెంబర్‌లలో ఎన్నికలు జరపటానికి అన్ని రాష్ట్రాలూ సిద్ధంగా ఉన్నవని న్యాయశాఖా మంత్రి డా॥ అంబేద్కర్ నేడు పార్లమెంటులో సందేహయ్యగారి ప్రశ్నకు జవాబిస్తూ విల్లడించారు

ఆనియోజక స్థానాల నిర్ణయాన్ని గురించి భారత రిపబ్లిక్ అధ్యక్షుడు యింకా ఉత్తరవులను చేయలేదు. అవి త్వరలోనే వెల్లడవుతాయని భావిస్తున్నాను" అని ఆయన విల్లడించారు

ఇండియా వ్యాపారం

"1949 అక్టోబర్ నుంచి 1950 డిసెంబర్ వరకూ ఇండియా బ్రిటన్‌కు నుంచి 147 కోట్ల రూపాయిల విలువగల దిగుమతులనూ, ఆమెరికానుంచి 138 కోట్ల రూపాయల దిగుమతులనూ తెప్పించుకున్నది ఈ వ్యవధిలో జరిగిన ఎగుమతి దిగుమతుల ఫలితంగా బ్రిటనుకు 56 కోట్ల రూపాయల మిగులు వచ్చినది ఆమెరికాతో వ్యాపారపు వల్లమటుకు 85 కోట్ల రూపాయల మిగులు వచ్చినది" అని ఆర్థికమంత్రి దేశముఖ్ విల్లడించారు

గ్రామాలకు బ్యాంకింగ్ సౌకర్యాలు

గ్రామాలకు బ్యాంకింగ్ సౌకర్యాలను చేకూర్చే విషయమై రాజ్ కన్వర్ గారు అడిగిన ప్రశ్నకు ఆర్థికమంత్రి జవాబిస్తూ ఈ కింది అంశాలను విల్లడించారు.

"గ్రామీణ బ్యాంకింగ్ విచారణ సంఘం శిఫారసులమీద ఇప్పటికే కొన్ని నిర్ణయాలు చేయబడినవి ఆ సమస్యకు సంబంధించిన వివిధ వర్గాలతోనూ సంప్రదిస్తూ, సమస్య పరిశీలింపబడుతున్నది బ్యాంకులను పల్లె ప్రాంతాల్లో నెలకొల్పే విషయమై బ్యాంకింగ్ సంస్థలూ, మరికొన్ని విషయాల్లో శాస్త్రీ ప్రభుత్వాలూ చర్య తీసుకోవలసి ఉంటుంది గ్రామ ప్రాంతాలకు అప్పు లిప్పించే విషయమై చర్చించవలసిన భారత రిజర్వ్ బ్యాంకు ఒక సమావేశాన్ని జరిపింది అభ్యర్థుల సేకరణలు కూడా పరిశీలించ బడుతున్నవి

గ్రామీణబ్యాంకింగ్ కార్య క్రమంలో పోస్టాఫీసులు ధరించగల పాత్రమునుగురించి తంతి తపాలాశాఖవారు పరిశీలిస్తున్నారు

ఇంపీరియల్ బ్యాంక్ భవిష్యత్తును గురించి కూడా రిజర్వ్‌బ్యాంక్ ఆలోచిస్తున్నదనీ, రిజర్వ్ బ్యాంకు సలహాప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ఆయన విల్లడించారు

కాంగ్రెస్ పేరుతో వున్న సంస్థలు

మూలసంస్థ అధ్వర్యానే నడవాలని గోపాలరెడ్డిగారి ఉద్ఘాటన

బందరు, ఏప్రిలు 18 ఆర్థిక మంత్రి విజయవాడ గోపాలరెడ్డిగారు నిన్న నీచ్చటకు వచ్చిరి ఈ తాలూకా యువజన కాంగ్రెసు వారు కొత్తకర్లపూడి సుబ్బారావుగారి అధ్యక్షతన సభ జరిపి, మంత్రిగారికి సన్మాన పత్రము సమర్పించిరి అందుకు సమాధానమిచ్చుచూ, 'చేనేత కాంగ్రెసు' 'పెంటారు వర్కర్ల కాంగ్రెసు' మొదలగు అనేక సంస్థల కాంగ్రెసుపేరుతో బయలుదేరినవనియూ, ఈ సంస్థల పైభాగ, అవి ప్రభుత్వముపై తేచ్చు ఒత్తిడిని బట్టిచూచిన ఇవి కాంగ్రెసుకు చెందినవని చెప్పుటకే సరి కయు మనుచున్నదనియు పలికిరి ఈ సంస్థలన్నియు మాతృ సంస్థ అధ్వర్యమునానే పని చేయవలెనని హెచ్చరించిరి సభాధ్యక్షుడు సుబ్బారావుగారు యువజన కాంగ్రెసు సహాయార్థమై ప్రోగైనట్లు 4 వేలను సంఘాధ్యక్షుడు కృష్ణమూర్తిగారికి అందజేసిరి

స్థానిక కృష్ణరాయలుపెలిబాలు 'ఖాదీ' అను నాటకమును ప్రదర్శించిరి కొత్తకర్లపూడి సుబ్బారావుగారు మంత్రిగారి గౌరవార్థము విందు చేసిరి. (స్వ వి)

రేడియో

ఏప్రిల్ 17 మంగళవారం

విజయవాడ

ఉ 7 0 శుభోదయ వా॥ 7 15 మద్రాసు (వ) వార్తలు, 7 30 మద్రాసు వార్తలు 8 0 ఆంగ్లమున వా॥

మ 1 0 మద్రాసు (వ) వార్తలు 1.30 ఆంగ్లమున వా॥ 1-40 నాగస్వర (వ) 1-50 తెలుగున వా॥ 4 0 పాడ్యనంగీతం (వ) పాడ్యవరం తమిళమాతృశ్రీ సోదరులు ఎ ఎస్ ఆర్ పదరాజమందరం ఎస్ చెల్లప్ప తాళి వత్తి ఎల్విజోరి ఎస్ కె దొరైకన్ను ఎస్ కె రాజారావు సా 5-30 వాళ్ళ వసంతగీత 6 0 ఆంగ్లమున వా॥ 6-10 సాయిక స్రవకథలు వాళ్ళరవళు 6-20 గానమధుర (వ) సుందరరీతంపి కమలాకృష్ణమూర్తి 6 30 గ్రామసుం పొర్యక్రమం వ్యవసాయంగోసి రవన మూర్తిపై శ్రీరంగాచార్యులు తక్కిగీతము విశేషాలు శ్రీకదవల రచయిత పాతవరణము 7 0 తెలుగున వా॥ 7 15 గ్రామసుం కార్యక్రమం అర్థాత్మ శ్రీ రవన గోపాలరావు 7 30 సంగీతకచేరి 7 45 తమిళపాటి శ్రీధరం రామచంద్రు శ్రీకృష్ణ వీణయి విద్వాంసులు 8-0 తెలుగున పాట్నా రావు వయోలిన్ 8-30 నాలం జీవనాగత 9 0 ఆంగ్ల వా॥ 9 15 వీణ వేణువు విలయవిద్వాంసులు 9 30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ 7 0 స్వాగతము 7-30 పుదుక్కోటై ఎస్ బాలసుబ్రహ్మణ్యం 8 0 ఆంగ్లమున వా॥

మ 12 30 సం తాళివిరాడు 1 0 సుబ్బరామంగారి మదురాత్ర తుంపేరాన్ కీర్తన, సాహిత్యములో ఉపపాత్రలు వెంకటరత్నం గంగ రామయ్య పిళ్ళారావుగారు పాల్గొనబడ్డ మాలతీచందూర్ 1 30 ఆంగ్లమున వా॥ 1-40 ఎంబీలో వా॥ 1 50 పిరిపంగీతం (వ) టి

ఉచితము

1951-52 లో మీ అదృష్టము

ఏవుష్యం పేర్లవా తాలువ్రాయువేళ అయినా తెలియజేయంది మీ 12 నెలల ఫలితములు ఉచితంగా వ్రాసి పంపుతాము జ్యోతిషంలో మా ప్రావీణ్యత చూపవానికి ఈ సౌకర్యం 2 నెలలవరకు మాత్రమే వుంటుంది

SHRI KALI ASHRAM
P B No 1199, DELHI

దివ్యమైన ద్వితీయ సినిమా

రేపు మహాల్ టాకీస్ - విజయవాడ.
సెప్టెంబరు టాకీస్ - విశాఖపట్టణం

మధుబాలా నటించిన
పరదేశ్
(హిందీ)

బి ఎఫ్ డి. రిలీజ్

క్రిక్కిరిసిన 7-వ వారము
జనతా టాకీస్‌లో (పల్లవరం)

సంసారం

ప్రజలు కోరినందున
రోజూ 3 ఆటలు మ 2, సా. 6, రా 10 గం

మీ బరువు త్వరగా పెంచుకోగలరు

రక్తంలో నుంచి కొత్త నెత్తుటి కణాలు గణనీయంగా కల్గించి, రక్తప్రసారాన్ని శీఘ్రగతిగా అభివృద్ధి పరచుతుంది. మరికొద్దిరోజుల్లో మీ బరువు పెరిగి పరుచుంది, ఉత్సాహం (హెచ్చుతుంది అంటు వ్యాధులను ఎదుర్కొనుటకు శక్తి వృద్ధి కలుగుతుంది

రక్తోజ్

పుష్టిగల కొత్త నెత్తురు నిస్తుంది

మాడర్న్ ఆయుర్వేదాశ్రమం ఫార్మసీ లిమిటెడ్
హైదరాబాద్ - దక్కన్

ఆంధ్ర జిల్లాలకు సోల్ ఆర్గనైజరు
శ్రీ పి. వి. మూర్తి, బకింగ్‌హాంపేట, విజయవాడ
డిస్ట్రిబ్యూటర్స్:
సత్యనారాయణ మెడికల్ స్టోర్స్, పెనుగొండ

AT LESS THAN HALF PRICE
ONLY FOR 3 WEEKS
GTS 10 YEARS

POCKET WATCH

16" SIZE-HIGH JEWEL Rs 12/-
16" SUPERIOR Rs. 15/-



NO 107 Size 7½"
5 JEWELS CHROME - 6R/- 30/-
" " ROLLED GOLD - 7R/- 36/-
15 " CHROME - 8R/- 40/-
" " ROLLED GOLD - 9R/- 45/-
" SUPERIOR 9R/- 48/-

NO. 108 SIZE-8½"
5 JEWEL NICKEL CASE 3R/- 16/-
" SUPERIOR - 3R/- 18/-
REDIUM SUPERIOR 4R/- 21/-
15 JEWELS CHROME - 7R/- 35/-
" " SUPERIOR - 8R/- 40/-

SOLAR WATCH CO
POST BOX NO 6780 CALCUTTA 7

ప్రకటన

సికందరాబాద్ (Secunderadad) లో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ B నందీశ్వరరావుగారిని 1-4-1951 నుండి నియమించడమైనది

* * *

దూసీలో (విశాఖపట్టణం జిల్లా) మా ఆంధ్ర దైనిక సచిత్ర వార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ తొగరి శ్రీ దూసి రంగారావు గారిని 9-1-51 నుండి నియమించడమైనది

* * *

తెంబ్రోలులో (కృష్ణా జిల్లా) మా ఆంధ్ర దైనిక సచిత్ర వార భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ పైడేటి పూర్ణచంద్రరావుగారిని 7-4-51 నుండి నియమించడమైనది

మేనేజరు, ఆంధ్రపత్రిక.

క్రీడారంగం

జట్రోలుకప్ ఫుట్‌బాల్

మద్రాసు, ఏప్రిల్ 15 జట్రోలు కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు నుండి చెంగుళూరు బ్రాగాన్స్ ఫుట్‌బాల్ క్లబ్బు జట్టు వారు ఉపసంహరించుకొనిరి నేడు మద్రాసు స్పోర్టింగు యంగ్ స్టర్సు జట్టువకు బి అండ్ సి మిల్సు జట్టువకు ఆటజరుగును.

ఎం సి సి హాకీ టూర్నమెంటు

మద్రాసు క్రికెటు క్లబ్బు నిర్వహించుచున్న హాకీ టూర్నమెంటు నందు శుక్రవారం సాయంకాలం మద్రాసు క్రికెటు క్లబ్బు జట్టువకు, ఎం సి టి ముత్తయ్య చెట్టియార్ హైస్కూలు పూర్వ విద్యార్థి జట్టువకు జరిగిన ఆట 'డ్రా' అయినది ఏ పక్షమూ ఒక్కగోలుకూడ చెయ్యలేదు పేరొక ఆటయందు కోలార్ ఎవర్‌గ్రీన్స్ జట్టు, అహ్మోన్‌రా స్పోర్టస్ క్లబ్బుజట్టును ఒక గోలు చేసి విజయం చెందు అదివారం హాకీ సిటీ పోలీసు రిక్రియేషన్ క్లబ్బు జట్టువకు టెలిగ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్బు జట్టువకు ఆటజరుగును

ఇండియాలో ఇంగ్లండు క్రికెటుజట్టు పర్యటన

బొంబాయి, ఏప్రిల్ 14 ఇండియాలో వచ్చే వేసవికాలంలో పర్యటించనున్న ఇంగ్లండు ఎం సి సి క్రికెటుజట్టు అక్టోబరు 17 వ తేదీన బొంబాయి చేరగలదని తెలుస్తున్నది ఈ జట్టు పర్యటనకు సంబంధించిన శాస్త్రీయ కార్యక్రమం ఒకటి తయారు చేయబడెను దీనిప్రకారం ఎం సి సి జట్టు ఇండియాలో మొత్తం 5 టెస్టు ఆటలు, 18 ఇతర ఆటలు ఆడును శాస్త్రీయ కార్యక్రమంలో టెస్టు ఆటల తేదీలు యీ కింది ప్రకారం నిర్ణయించబడినవి మొదటి టెస్టు ఢిల్లీ నవంబరు 8నుండి 7వరకు రెండవ టెస్టు బొంబాయి డిసెంబరు 19 నుండి 28 వరకు మూడవ టెస్టు కలకత్తా డిసెంబరు 30 నుండి జనవరి 8 వరకు నాలుగవ టెస్టు కాన్పూరు, జనవరి 12 నుండి 16 వరకు 5 వ టెస్టు, మద్రాసు ఫిబ్రవరి 7 నుండి 11 వరకు

కూచిపూడిలో సిద్ధేంద్రస్వామి వారి యుత్సవములు

కూచిపూడి: ఏప్రిల్ 9 నేటి కూచిపూడి భరత నాట్యమునకు మూల పురుషుడు శ్రీ సిద్ధేంద్రస్వామివారి వుత్సవములు యీ ఏడాదికూడా జరిగినవి 1 వ శ్రీ సిద్ధేంద్ర స్వామి, చింతా వెంకట్రామయ్య తిదితిర ప్రముఖుల చిత్రపటముల పూరేగింపు జరిగినది రాత్రి వేదాంతం పార్వతీశం, చింతా సీతారామాంజనేయులు, మహాకాళి శ్రీరాములుగార్ల భరతనాట్య ప్రదర్శనములు జరిగినవి 2 వ తాండవకృష్ణగారి అధ్యక్షతను జరిగినసభలో మల్లాది శివరాం, రామచంద్రశాస్త్రిగార్లు పద్యములను పఠించిరి కాళి పిచ్చయ్య, చిట్టా సూర్యనారాయణ శాస్త్రిగార్లు కృష్ణలీలా తరంగిణి గానము చేసిరి భాగవతుల రామకోటయ్య, వేదాంతం పార్వతీశం, సాంబశివశర్మగార్లు సిద్ధేంద్ర విరచిత భామా కలాపమును ప్రదర్శించిరి కూచిపూడి వెంకట్రాము నాట్యమండలివారు ప్రదర్శించిన ప్రహ్లాద నాటకములో హిరణ్యకశిపునిపాత్ర నిర్వహించిన మహాకాళి సత్యనారాయణగారికి పొలదుగు అచ్చమ్మగారు సువర్ణపతకమును బహూకరించిరి గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో హరికృష్ణమూర్తిగారు ప్రహ్లాదచరిత్రమనూర్చి వుపన్యసించిరి చిరంజీవులు కృష్ణకుమారి (8 సం॥) ఎస్ కి ఎం ప్రసాద్ (6 సం॥) నాట్యమువేసిరి

4 వ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన సభలో నాట్యకళను గూర్చి డా॥ ప్రకాశంచంద్రశతపథి గారు సిద్ధేంద్రోత్సవములనుగూర్చి మల్లాది శివరాం గార్లు వుపన్యసించిరి వేదాంతం మల్లికార్జున శర్మ, భాగవతుల రామకోటయ్య, మహాకాళి శ్రీరాములు, వేదాంతం సాంబశివశర్మప్రభృతులు 'భక్తిరు' వేషధారణ మొనర్చిరి సాయంకాలం చెరుకుపల్లి సత్యనారాయణగారి వేణుగాన ప్రదర్శనము జరిగినది కూచిభొట్ల కోటేశ్వర భాగవతార్ గారిచే హరికథా కాలక్షేపము, బందరు అజాద్ బాలికాపాఠశాల విద్యార్థినులచే నాట్య ప్రదర్శనములు జరిగినవి 5 వ నాడూరి విశ్వనాథ భాగవతార్ గారి హరికథ, మల్లికార్జునశర్మ పార్టీవారి 'శ్రీ రామానుజాచార్యులు' పగటివేష ధారణలు జరిగినవి నుట్నూరి యజ్ఞనారాయణ భాగవతార్ గారి 'ఏకనాథ్' హరికథ, వేంకట రామనాట్యమండలివారిచే హరిశ్చంద్రనాటక ప్రదర్శనములు జరిగినవి వేదాంతం రామకృష్ణయ్యగారు హరిశ్చంద్ర పాత్ర నిర్వహించిరి

6 వ సిద్ధేంద్రస్వామివారి వసంతోత్సవము జరిగినది సాయంకాలము నాట్యకళను గూర్చి జొన్నలగడ్డ సత్యనారాయణగారు ప్రసంగించిరి

రాజమండ్రిలో సంగీత పాఠశాల

రాజమండ్రి, ఏప్రిల్ 12 ఆంధ్ర గాన కళాపరిషత్తు యూజమాన్యమున సంగీత పాఠశాల ప్రారంభోత్సవము నిన్న నిన్నట సిటీ మిడిల్ స్కూలులో జరిగినది కళాకళా, సుబ్బలక్ష్ముల ప్రార్థనానంతరము జగన్నాథాచార్యులు గారు ప్రధాన న్యాయమూర్తి పి వి రాజమన్నారు, ఎం బాయప్ప, టి వి సుబ్బారావు తదితరులు పంపిన సభా సందేశములు చదివిరి సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు వి వి సుబ్రహ్మణ్యం గారు ఆంధ్ర దేశములో పలువురు కర్ణాటక సంగీతాభివృద్ధికి పాటుపడుచున్నందుకు తమ హర్షమును ప్రకటించిరి స్థానిక రామకృష్ణ మఠాధిపతి స్వామి నిత్యబోధానందజీ ప్రారంభోత్సవము జరుపుచూ సంగీతమునకును భక్తి భావమునకుగల సంబంధమును వివరించిరి జగన్నాథాచార్యులవారి వందన సమర్పణానంతరము జిల్లాని శత్రవర్తుల భానుమతిగారి గానకచేరీ జరిగినది

కైకలూరులో కాపునిధి గ్రామములో ఈ 19 వ నుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతను తాలూకా రైతుమహాసభ జరుగనున్నది కొడాని వెంకటకర్మింగారు సభను ప్రారంభించెదరు.

కేంద్రప్రభుత్వ కార్యదర్శుల సెలవు

ఢిల్లీ, ఏప్రిల్ 9 ఇండియా ప్రభుత్వపు మంత్రుల కార్యదర్శులు పాలా మంది యీ వేసంగిలో సెలవుతీసికొని పోవలం చియున్నారు విదేశాంగ కార్యదర్శి కే పి ఎస్ మీనన్‌గారు 8 మాసాలు సెలవుతీసికొని విదేశాలకు పోదలంచిరి సైనిక శాఖా కార్యదర్శి హెచ్ యం పటేలుగారు సంస్థానాలవ్యవహార కార్యదర్శి వి పి మీనన్‌గారు వీరిద్దరు యీవేసంగిలో 2 మాసాలు సెలవు తీసికొనుటకు ఏర్పాట్లు చేసుకొనుచున్నారు తంతి తపాలాశాఖ మంత్రి కార్యదర్శి ఏ పి పాయిగారు ప్రచురణశాఖ కార్యదర్శి పి సి చౌదరిగారు కూడా 2 నెలలు సెలవుతీసికొనదలంచిరి మంత్రివర్గ కార్యాలయ కార్యదర్శి యస్ ఆర్ పిళ్లెగారు అప్పటికే 2 నెలలు సెలవుతీసికొనిరి ఆహార శాఖ కార్యదర్శి ఆర్ యల్ గుప్తాగారు సెలవు తీసికొని కాశ్మీరు వెళ్లిరి

న్యూస్ ప్రింటు అంతర్జాతీయ కమిటీ

ఢిల్లీ, ఏప్రిల్ 9 వార్తా పత్రికలకు ఉపయోగపడే న్యూస్‌ప్రింటు కొరకిం సప్లయి తక్కువగాఉంది అమెరికాలో వాషింగ్టను నగరమందు ఇందుకొరకై 10 దేశముల ప్రతినిధులుగల కమిటీ ఏర్పాటుచేయబడెను ప్రపంచంలో కరువుగాఉన్న వస్తువులలో న్యూసుప్రింటును చేర్చవలెనని ఫ్రాన్సు, ఇంగ్లండులు కోరినమీదట యీ అంతర్జాతీయ కమిటీ నియమింపబడినది

న్యూసుప్రింటు ఉత్పత్తిని అధికంచేసి దుర్వ్యయములను తగ్గించి అన్ని రాజ్యాలకు సవ్యంగా సప్లయి అగుటకు తగిన ఏర్పాట్లు యీకమిటీ ఆలోచించును ఏ రాజ్యానికి ఎంత సప్లయికావలెనో నిర్ణయించును ఈపథకు ఇండియా ప్రతినిధియైన సి సి దేశాయి గారు ప్రస్తుతం వాషింగ్టనులో ఉన్నారు

అఖిలభారత రిపబ్లికన్‌పార్టీ

మద్రాసు, ఏప్రిల్ 9 కాంగ్రెసుతో పొటీచేసి, నేటి నిర్వాచనితములో ప్రజల నెదుర్కొనుచు సమస్యలను పరిష్కరించుటకు గాను హెచ్ డి హెచ్ రాజాగారి అధ్యక్షతను అఖిలభారత రిపబ్లికన్‌పార్టీ ఏర్పడినది వీరి ప్రథమ సమావేశము ఈ 21, 22 లో ఇచ్చట జరుగనున్నది ఏ తీవ్ర రాజకీయ వాదమునకును సంబంధించక, కేవలము ప్రజా శ్రేయస్సునే అభిలషించు వారందరికీ ఈ పార్టీవారు స్వాగత మిచ్చుచున్నారు రేపటి సమావేశమునకు రాగోరువారు అఖిలభారత రిపబ్లికన్‌పార్టి కార్యదర్శి (9, బ్రాడ్వే, మద్రాసు) గారికి తెలియచేయవలెను

షాపుచట్టఉల్లంఘనకు శిక్షలు

మద్రాసు షాపుచట్ట నిబంధనలను ఉల్లంఘించిన నేరములకు స్థానికఅసిస్టెంటులేబర్ ఇన్‌స్పెక్టరు సి జానకిరామనాయుడుగారు 7 మంది షాపుయజమానులపై కేసులుపెట్టిరి స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు పి వి సుబ్బారావు గారు ఎం గోవిందు, టి మాణిక్యారావు, ఎ సీతారామయ్య, పి దక్షిణామూర్తి అను వారికి రు 10/-లు చొ॥, షేక్ ఖాదర్‌సాబీ అబుల్ సబీ అనువారికి రు 15/-లు, షేక్ ఫరీద్ అరిఫ్‌గియాబుద్దీన్‌కు రు 30/లు జుల్మానాలు విధించిరి

బందరులో నిజాంకమ్యూనిస్టు దొంతగాని వెంకటస్వామి అరెస్టు

బందరు ఏప్రిల్ 18 నైజాం సంస్థానములోని తాలూకాలుగల పోలీసు స్టేషన్ వారు ఆచోటికి నిచ్చివచ్చిన జప్తునామాను తూచా ప్రకటించి బెదుకుచున్న ప్రముఖ కమ్యూనిస్టు దొంతగాని వెంకటస్వామి అను నతడు ఒక కూలీగా ఇచ్చట రైలు స్టేషను వద్ద పనిచేయుచుండగా తూర్పు కృష్ణా స్పెషల్ బ్రాంచి పోలీసు ఇన్‌స్పెక్టరు బి ఉమామహేశ్వరరావు సబ్ ఇన్‌స్పెక్టరు రామమూర్తిగార్లు వారి సిబ్బంది సహాయముతో అరెస్టుచేసిరి (స్వ వి)

అనకాపల్లి మునిసిపల్ కమిషనరు

అనకాపల్లి, ఏప్రిల్ 12 నిన్న పురపాలక సంఘ సభ్యులు దాడి భోగలింగంగారి అధ్యక్షతను సమావేశమై మునిసిపల్ కమిషనర్ పై లేవబడిన విశ్వాసరాహిత్య తీర్మానమును గూర్చి చర్చించిరి కమిషనరు గారిచ్చిన సమాధానమునకు సమ్మతించి, తీర్మానమును నిలిపివేయుటకు ఏకగ్రీవముగా అమోదించిరి 20 మందికిగాను 18 మంది సభకు హాజరైయుండిరి (స్వ వి)

అఖిలభారత చరఖా సంఘాధ్యక్షుని సంచార కార్యక్రమం

బళ్లారి, ఏప్రిల్ 18 అఖిలభారత చరఖా సంఘాధ్యక్షుడు ధీరేంద్రభాయిమజుందార్ గారు రేపటినుండి 14 రోజులపాటు కర్ణాటక జిల్లాలలో పర్యటించి అన్ని ఖాదీ ఉత్పత్తికేంద్రములను సందర్శించనున్నారు ఈ 28 వ తేదీనుండి బయలుదేరి బెంగుళూరు చేరగలరు

జగ్గయ్యపేటవద్ద తాగినవాని దౌర్జన్యం

జగ్గయ్యపేట, ఏప్రిలు 7 కొండపాడు నుండి ఇచ్చటకు వచ్చుచున్న వీర్ల రాములు, అతని మేనల్లుడు నారాయణ అనువారు తప్పతాగి, సారా తెచ్చుకొనుచూ దారిలో తారసిల్లిన శివలాల్ సింగ్ అను వతనిని నెత్తిపై కొట్టి, అతనివద్దనున్న కొంతడబ్బును సగను కాజేసిరి పోలీసులు వారిని అరెస్టుచేసిరి ప్రొహిబిషన్ సబ్ యిన్‌స్పెక్టరు రాములు వద్ద 7 డ్రాములు సారాసీసాను పట్టుకొనిరి

పశ్చిమ గోదావరిజిల్లా 12 వ సహకార సమావేశము కొప్పర్రు గ్రామములో ఈ 21, 22 లలో కాకర్ల మూడి రంగస్వామి నాయుడుగారి అధ్యక్షతను జరుగనున్నది గౌ॥ కల్లూరిచంద్రమౌళిగారు సభను ప్రారంభించెదరు డిప్యూటిస్పీకరు అమ్మన్న రాజాగారు పతాకోత్సవము జరిపించెదరు అల్లూరి సత్యనారాయణ రాజు, నరసింహం వెంకటసత్యనారాయణగార్లు ఉపన్యసించెదరు

ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలు

వ్యతిరేకవర్గ సహకారం లభించగలదని అధ్యక్షుని విశ్వాసం

29 వ తేదీన మద్రాస్‌లో సర్వసభ్య సమావేశం

చెన్నపట్నం, ఏప్రిల్ 15 అభిప్రాయము బలమ కల్గిన ఉద్రేకముపోయి ప్రశాంతి పరిస్థితులు ఏర్పడిన తర్వాత, తాము ఆర్థించిన సహకారమును ప్రకాశం, రంగాగారలు నిరాకరించుచున్నారని తాము తలచుటలేదని ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు నూతనాధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు మొన్న సాయంత్రం మద్రాసు వచ్చినవెంటనే పత్రికా ప్రతినిధులతో తెలిపిరి

శ్రీ సంజీవరెడ్డిగారు కళా వెంకట్రావుగారితో సహితముగా ప్రభుత్వ అతిథిగృహమునకు వచ్చుటతోడనే పలువురు పుష్పమాలలు సమర్పించిరి శ్రీ సంజీవ రెడ్డిగారు మంత్రిపదవికి ఇచ్చిన రాజీనామాను గవర్నరు గారు అమోదించినట్లు నిన్నను సందేశము పంపిరి. మంత్రులు, మిత్రులు అనేక మంది సంజీవరెడ్డిగారిని అభినందించిరి

వెంకట్రావుగారి ప్రకటన

అ భా కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు నిన్న ఉదయం చెంగుళూరు వచ్చేముందు ఆంధ్రకాంగ్రెసు వ్యవహారముల గూర్చి ఇటులచెప్పిరి "ఆంధ్రకాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలలోలోపములుజరిగినట్లు అరోపణలు వినుచున్నాము లా కోర్టులకు వెళ్లుట నాకిష్టములేదనిని అనియు, గుంటూరు కోర్టులో ఇంజంక్షను రద్దుచేయవలసినదిగా నేను దరఖాస్తు పెట్టినానియు పత్రికలవే చెప్పుచునేఉంటిని

ఎస్ కె పాటిల్‌గారు హైకోర్టులో రద్దు దరఖాస్తు పెట్టకమునుపే నేనాపని చేసితిని ఇంతేకాక గుంటూరుజిల్లా పంచాయితీ ఎన్నికలలో చాలా అక్రమములు జరిగినవని తీవ్రమైన విమర్శ, ఆక్షేపణలు వచ్చినవి 12 వ తేదీ పోలింగు అని రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించినట్లు పోటీ లేకుండనే ఎన్నికజరిగి పోయినట్లు 9 వ తేదీనే ప్రకటనలు వచ్చెను ఆనాడే కోర్టువారి శాస్త్రీయ ఇంజంక్షను వచ్చియుండెను

ప్రాథమిక సభ్యుల జాబితాలే లేనందున ఒక తాలూకాలో ఎన్నికలు జరుపలేక పోతినని ఒక రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటింపగా, అతని పేరిటనే మూడు రోజుల అనంతరం పంచాయతీదార్లు ఎన్నికైనట్లు ఒక ప్రకటన గావింపబడెను పోలింగు 7-30 గంలకు ప్రారంభించగా 11-30 గం లకు ఒక తాలూకాలో ఓటర్ల జాబితా లిచ్చివారని ఒక రిటర్నింగ్ ఆఫీసరు ఒక అభ్యర్థికి వ్రాతమూలకముగా తెలియపరచెను ఇట్టి పరిస్థితులలో ఎన్నికల న్యాయస్థానం వారుగాని కోర్టులుగాని అట్టి ఎన్నికలు క్రమమైనవని చెప్పజాలరు. అయితే కాంగ్రెసు కార్యసంఘ సభ్యుడను గనుక నేను ఈ విషయమై అభిప్రాయము చెప్పలేను ఈ సంఘటనలన్నీ ఎవ్వరినిగాని నిర్దాంతపరచగలవు ఇట్టి సంఘటనలవల్లనే కోర్టువారు తీవ్రమైన అక్రమాలు ఉన్నందువల్ల ప్రతినిధుల ఎన్నికలు జరుపరాదని నిర్ణయించి ఉండవచ్చును వెంటనే వ్యవహారం పరిష్కారము చేయవలసినదని కాంగ్రెసు ఎన్నికల న్యాయస్థానములకు అ భా కాం సంఘంవారు తేలుపగా సెలలుగడిచినకూ వ్యవహారమేమీ కదలలేదు పరిస్థితులు ఇటులఉండ గుంటూరు ఎన్నికలు జరిగితే మేమే నెగ్గేవారమని కొందరు తెలుపుట చిత్రవిచిత్రముగా ఉన్నది వర్కింగ్ కమిటీవా రేర్పరచిన నిబంధనల ననుసరించి, నిష్పక్షపాతుల అధ్వర్యమున పంచాయతీ ఎన్నికలు జరిపినచో, ఎన్నుకోబడిన అభ్యర్థులకి వచ్చిన మెజారిటీ మరింత స్పష్టముగా ఉండెడిదవచ్చును ఓడిపోయినవారు నేను, అభ్యర్థులు, గోపాల రెడ్డిగారు గావించిన విజ్ఞప్తిని ఆలించి యుక్తముగా ఉండెడిది గానివారు వేరుమార్గము అనుసరించిరి. అభ్యర్థులకు వచ్చిన ఓట్ల ననుసరించి కార్యవర్గములో స్థానములు పంచుకొనెదమని నేను అదినుండి యు తెలుపుచుంటిని అధ్యక్షుని స్థానము తప్ప కొంచె మించుమించు వారికి సగము స్థానములు ఇచ్చెదమంటిమి ఉద్రేకము అణగిన తర్వాత వారు దారికి వత్తురని సభను వాయిదా వేసితిమి వచ్చే సమావేశం చిరకాలము వాయిదా వేసి ఉంచలేము తగిన కార్యవర్గం లేనిదే వ్యవహారము నడుపుట అధ్యక్షులకు సులభము గాదు అందు నిమిత్తం 29 వ తేది మధ్యాహ్నం పంటిగంటకు రాజాజీ హాలులో నూతనాధ్యక్షులు సామాన్య సభ్య సమావేశమును ఏర్పాటుచేసినారు ఈ సమావేశం మరింత ప్రశాంత వాతావరణంలో జరుగునని ఆశించుచున్నాను

రంగా ప్రకాశం గారలు విడివడి వేరే పార్టీ పెడతారన్న వార్తలువున్నా దేశమునకు కాంగ్రెసుకు శ్రేయస్కరముగాని ఈ పద్ధతిని వారు మార్చుకొందురని ఆశించుచున్నాను

శ్రీ సంజీవరెడ్డిగారు సహకారము నకు గావించిన విజ్ఞప్తిని స్వీకరింతురని ఆశించెదను

ఇక వ్యక్తిగతంగా వచ్చిన ఆక్షేపణలకు సమాధానమిచ్చుటకు తరుణము రాలేదు రాజీ సాధ్యముగాక, వారు కాంగ్రెసు వదలుచో మేము చాలా విచారించెదము కాని ఒకసారి కాంగ్రెసును విడిచినచో, వారు ఎటుల వక్రమార్గంలో నడచినవీ, మేము యథార్థమార్గములో ఎటులఉన్నవీ బుజువులుతెలిపి సాత్యమును మేము ప్రదర్శింపగలము!

వెంకట్రావుగారు 14 ఉదయం చెంగుళూరు వెళ్ళినారు తిరువాన్మూరు, కేరళ రాష్ట్రముల సంచార ఇంతిరం 21 న చిత్తూరు మీదుగా 22 న తిరుపతి వెళ్లెదరు 22 రాత్రి మద్రాసుచేరి ఢిల్లీ బయలుదేరెదరు

వ్రాయబారామ

ఈ పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు రావిపాటి మోహనరావుగారు ద్రోణాచలంకు డిప్యూటీ పంచాయతీ ఆఫీసరుగా బదిలీ అయిన సందర్భమున వారి గౌరవార్థము గాజు శివరావు బ్రదర్సు ఈ 10 వ తేదీ సాయంత్రం

వేరుశనగనూనె ఎగుమతి సుంకం తగ్గింపు

హైద్రాబాదు ప్రభుత్వ నిర్ణయం

సికిందరాబాదు, ఏప్రిల్ 12 హైదరాబాదు సంస్థానమునుండి ఎగుమతియగు వేరుశెనగ నూనెకు ఎగుమతి సుంకము నూటికి 4 వంతునుండి నూటికి 8 వంతుకు తగ్గింపబడినది అని నేడు హైదరాబాదు ప్రభుత్వ ఖజానాశాఖవారు ప్రకటించిరి ఈ తగ్గింపు వెంటనే అమలుపరచబడును ఆహార వస్తువులతోసహా సుమారు 40 వస్తువులమీద ఎగుమతిసుంకములుకూడా తగ్గింపబడెను

సర్కార్ ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు

మదరాసు, ఏప్రిలు 12 మదరాసు నగరము మునిసిపలు తాలూకా కేంద్రములలో రు 150 లకు మించకుండా జీతము తీసుకొనే సర్కారు ఉద్యోగులకు 1951 ఏప్రియల్ 1 నుండి మరొక పంచవర్షరము వరకు ఇంటి అద్దె అలవెన్సు ఇచ్చుటకు ప్రభుత్వమువారు వుత్తర్వులు జారీచేసిరి

ఉద్యోగవార్తలు

మదరాసు, ఏప్రిలు 12 డిప్యూటీ సర్జన్ జనరల్ డా॥ కే వాసుదేవరావు రిటైరు అవుతున్న డా॥ కె సి డేవిడ్ స్థానే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్‌గ నియమించబడిరి

స్టాన్లీ ఆస్పత్రి సూపరింటెండెంటు డా॥ పి అరుణాచలమును మెడికల్ సర్వీసుల డిప్యూటి డైరెక్టరుగ నియమించిరి

ఇన్‌స్పెక్టరు జనాబ్‌అలీ సుల్తాన్ శ్రీ ఆర్ కే మునిస్వామిస్థానే విజయనగరములో పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగ నియమించబడిరి

శ్రీ సి దొరైస్వామి అల్లిపురం (బళ్లారి) జైలు సూపరింటెండెంటుగ నియమితులైరి

నగరంలో ధాన్యనిలవకు ప్రైవేటు గిడ్డంగులు

చెన్నపట్నం, ఏప్రిలు 12 నగరంలో ఆహారధాన్యము నిలవచేసి యుంచుటకు కలయుంటకి గిడ్డంగులు ప్రభుత్వంవద్ద లేకున్న కారణమున కొత్త ప్రైవేటు గిడ్డంగులను ప్రభుత్వమువారు తీసుకొన తలపెట్టియున్నారు హార్బరు ఎదురుగా యిదివరకు వెయ్యిమంది కాందిశీకులకు ఆశ్రయమైయుండిన భవనమును కాందిశీక ఆస్తుల అధికారియండి యీ పనికై తీసుకొనుచున్నారు క్రోంపేట మహాంగర్ మరియు యిందుకు ఉపయోగించుకొనే తలంపుకలదు ఇవిగాక యింకా కొన్ని ప్రైవేటు భవనములనుకూడా ధాన్యం గిడ్డంగులకుగాను ప్రభుత్వం తీసుకొనవలచియున్నది ప్రస్తుతానికి నగరంలో 27000 టన్నుల ధాన్యము నిలవయున్నది గిడ్డంగులలో ధాన్యము నిలవకు తావు కలుగచేయుటకు కొన్ని గిడ్డంగులలోగల సరుకులు బయటబోర్లకు పంపబడుచున్నవి

రేవులో దిగియున్న ఆహారధాన్యములు 6000 టన్నులు రైలులో రవాణాఅగుటకు వాగన్లులేక కొంత యిబ్బంది పడ్తిడిగా నున్నదని దీనిని తేలికగా పర్యవసానమో యను విషయము ప్రభుత్వాధికారులు ఆలోచించుచున్నారనియు తెలుపబడుచున్నది

మీ టీ పాపులోను



మీ ఇంటిలోను

లిప్టన్స్
హిమాలయన్ గోల్డన్ డస్ట్ టీ
ముఖ్యంగా కోరండి.



LGDXIB115 TEL

బి. ఐ. ఎస్. ఎన్. కంపెనీ, లిమిటెడ్.
మద్రాసు - నాగపట్నం - పెనాంగ్ - సింగపూర్

ఎస్. ఎస్. "రజూలా"

మద్రాసు నుండి బయలుదేరు తేది	18 ఏప్రిల్ 51.
నాగపట్నం నుండి బయలుదేరు తేది	19 ఏప్రిల్ 51.

పెనాంగ్, పోర్టు స్వెట్టెన్‌హాం, సింగపూరులకు, నూనూలుగా, వరుసగ రవాణాకు సరుకులు అంగీకరింపబడును. ఇంకను సింగపూర్ వద్ద ట్రాన్సిషిప్‌మెంటుతో బాంగ్‌కాక్, హాంగ్‌కాంగ్, జపాన్, ఇతర గమ్యస్థానములకు సరుకులు తీసుకొనబడును

ప్రయాణము చేయుటకు ఉద్గమం అతరుణాత సరుకులు లోడింగు చేయబడును

ప్రయాణీకులు క్రింద సరుకు తీసుకువలసినది:-

మద్రాసు నుండి: వెలూరు బస్సులు తేని తరగతులకు 18 4 51 న 19 గం. లకు సౌత్‌కీవద్ద

నాగపట్టణమునుండి: బస్సులేని తరగతికి 19 4 51 తేది ఉ 8 గంటలు వెలూరుకు ఉ 8 గంటలు

మద్రాసునుండి ప్రయాణముచేయు ప్రయాణీకులు 18 4 51 తేదీని ఉ 11 గం లకు తరువాత వచ్చునెడల వైద్యపరీక్షకు ఆలస్యమగుదురు.. అందువల్ల వారు స్టీమరులో చొక్కుటకు అనుమతింపలేదు

పెనాంగు, సింగపూరుపోర్టు హెల్త్ రెగ్యులేషనులప్రకారము, ప్రయాణీకులందరు పోర్టుకమిషనరు కార్యాలయము నందు తమకు ఇవ్వబడిన టీకాలు వేసికొన్నట్లు ఇంటర్నేషనల్ కానిటరీ కన్వెన్షన్ ఫారంమీద గవర్నమెంటు లేదా మునిసిపల్ హెల్త్ ఆఫీసరుచే తృప్తి పరచబడిన క్రమమైన సర్టిఫికెట్లు కలిగియుండవలెను

బిన్నీ & కో (మద్రాసు) లిమిటెడ్, 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు | మధుర కంపెనీ లిమిటెడ్, ఖస్రుత్ కాబీచిరోడ్డు, నాగపట్నం

"FIELD-MARSHALL"



1951 ఫీల్డు - మార్షల్

హెవీ డ్యూటీ డీసెల్ ట్రాక్టరు, ప్రసిద్ధి చెందిన మార్షల్ సింగిల్ - సిలిండర్ టూ-స్ట్రోక్ హారిజాంటల్ ఇంజను పేరుతో పని చేస్తుంది దీనికి కెటాలుపనంటే యిష్టము పొలాలు దున్నుటకూ, తక్కువ క్రమతోను, తక్కువ ఖ